# ప్రభాత సమాచారం


https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ మంగళవారం । 13 మే 2025 । ■ 13 పేజీలు


6లో

■ మొక్కజొన్న రైతులను దగా చేస్తున్న దళారులు ■ రైతుల పేరిట విక్రయానికి ప్రయత్నాలు

■ తొలిదశ అమ్ముకున్న రైతులు ■ ధరను తగ్గిస్తున్న వ్యాపారులు

■ మొక్క జొన్నకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినా.. గ్రామాల్లో అక్రమ దందాకు తెరలేనిపిన దళారులు

■ ఇచ్చోడ మండలం మాదాపూర్ అక్రమంగా నిల్వ ఉంచిన 258 క్వింటాళ్ల జొన్నలను పట్టుకున్న అధికారులు

■ ఇప్పటికే ఇద్దరు అధికారుల సస్పెండ్

■ అధికారులు దృష్టిసారించాలంటున్న రైతులు



ఆష్టా గ్రామంలో కల్లాల వద్దే రైతులతో 'మక్క' దళారులు బేరసారాలు

జిల్లా వ్యాప్తంగా పలు మార్కెట్ యార్డుల్లో ప్రభుత్వం జొన్నల కొనుగోళ్లను ప్రారంభించి, మద్దతు ధర క్వింటాలుకు రూ.3,371 చొప్పున సేకరిస్తున్నది. జిల్లా వ్యాప్తంగా దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. మద్దతు ధర రూ.3,371 ఉండగా రూ.2,500లకు తీసుకుంటున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా 1.12 లక్షల ఎకరాల్లో పంట సాగవగా.. ఎకరాకు 18 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. ప్రభుత్వం ఎకరాకు 14 క్వింటాళ్ల వరకు పంట సేకరణ పరిమితి విధించగా.. మిగిలిన జొన్నలను రైతులు ప్రైవేటు వ్యాపారులు, దళారులకు తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. కౌలు రైతులు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో పంటను అమ్మే అవకాశం లేకపోవడం, పట్టాలు లేని భూములున్న రైతులు, క్రాప్ బుకింగ్ జరగని వారు దళారులకు పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకున్నది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఎక్కువగా ఉండడంతో దళారులు అక్రమ దందాకు తెర లేపారు. ఇచ్చోడ మండలంలోని మాదాపూర్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన 258 క్వింటాళ్లు, ఇంద్రవెల్లి మండలంలోని హీరాపూర్‌లో అక్రమంగా తరలిస్తున్న 45 క్వింటాళ్ల జొన్నలను అధికారులు పట్టుకున్నారు. ఇటీవల టెంపరరీ రిజిస్ట్రేషన్ పత్రాల జారీ వ్యవహారంలో ఆదిలాబాద్ మార్కెటింగ్ కార్యదర్శి మధుకర్, ఇచ్చోడ వ్యవసాయశాఖ అధికారిని సస్పెండ్ చేశారు.

## మొక్కజొన్న కొనుగోళ్లలో

# దళారీ.. సవారీ..!



## పరిసరాలను.. శుభ్రంగా ఉంచుకోవాలి

■ శ్రమదానం చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

■ హరిత రిసార్ట్ నుంచి ప్రభుత్వాసుపత్రి వరకు పాదయాత్ర

■ జన్నారంలో రెండో రోజు కొనసాగిన ఆదివాసీ బున్యాది కార్యకర్తల సమ్మేలన్ కార్యక్రమం ■ నేడు ముగింపు

■ హాజరు కానున్న రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్, జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క



13

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పాటు పడాలని, నిత్యం పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం జన్నారం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్‌లో శిక్షణకు వచ్చిన ప్రజా ప్రతినిధులతో, నాయకులతో కలసి యోగ చేశారు. అక్కడి నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు పాదయాత్ర నిర్వహించారు. జై బాపు, జైబాపు, జై సంవిధాన్ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని శ్రమదానం చేశారు.

## నేడు పాలిసెట్

పాలిసెట్-2025కు ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. గంట ముందే హాజరుకావాలని, నిమిషం ఆసల్యమైనా అనుమతించేది లేదని పేర్కొన్నారు.





2

## బోరిగాంలో ఉద్రిక్తత

**ఇరు వర్గాల పరస్పర దాడి - ఎస్పీ జోక్యంతో సద్దుమణిగిన వివాదం**

ముధోల్ మండలంలోని బోరిగాం గ్రామంలో హనుమాన్ విగ్రహం సమీపాన సోమవారం ఉదయం ప్రభుత్వ భూమిలో బుద్ధ విగ్రహం ప్రతిష్ఠించడంతో గ్రామంలో ఉద్రిక్తతకు దారి తీసింది. గ్రామంలోని ఇరు వర్గాలు రాళ్లతో దాడి చేసుకున్నారు. ఈ దాడిలో పలువురు గాయపడ్డారు. వారిని భైంసా ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాలను సముదాయించారు. వారు వినకపోవడంతో ఇరువర్గాలను చెదరగొట్టించారు.

## మారుమూల గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి కృషి

■ జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం ■ అధికారులు సమన్వయంతో పని చేయాలి

■ కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

■ అంబేద్కర్ మార్గం అనుసరణీయం ■ ప్రపంచానికి చుక్కని అంబేద్కర్ ఆలోచన

■ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి ■ జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క

మారుమూల గ్రామాల్లో రహదారుల సౌకర్యాన్ని మెరుగుపర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క అన్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం కొమురవెల్లి నుంచి కిష్టాపూర్ వరకు రూ.2 కోట్లతో నిర్మించనున్న బీటీరోడ్డు పనులను సోమవారం కలెక్టర్ వెంకటేశ్ దోత్రే, ఎమ్మెల్సీ దండె విఠల్, ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి ప్రారంభించారు. జిల్లాలో రహదారుల నిర్మాణానికి రూ.10కోట్ల సీఆర్ఆర్ నిధులుకేటాయించామన్నారు. ఐటీడీఏ పరిధిలోని గిరిజనులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రపంచానికి అంబేద్కర్ ఆలోచన విధానం చుక్కాని అని, అంబేద్కర్ ఐకాన్ ఆఫ్ నాలెడ్జ్ అని మంత్రి కొనియాడారు. బెల్లంపల్లి మండలం చాకపల్లి గ్రామంలో రూ.17 కోట్లతో నిర్మించిన రహదారులు, రూ.2.45 కోట్లతో బెల్లంపల్లి నుండి చాకపల్లి వరకు నిర్మించ తలపెట్టిన రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.



13

# బోరిగాంలో ఉద్రిక్తత

- ఘటనా స్థలానికి జిల్లా ఎస్పీ జానకి షర్మిల చేరుకోవడంతో సద్దుమణిగిన వివాదం
- బోరిగాం ఘటనపై కేసు.. పలువురు అరెస్టు
- బోరిగాంలో 144 సెక్షన్ అమలు..
- గ్రామంలో పికెటింగ్‌తో, భారీ పోలీస్ బందోబస్తు



**ముథోల్, మే 12 (ప్రభాత సమాచారం)**
ముథోల్ మండలంలోని బోరిగాం గ్రామంలో హనుమాన్ విగ్రహం సమీపాన సోమవారం ఉదయం ప్రభుత్వ భూమిలో బుద్ధ విగ్రహం ప్రతిష్టించడంతో గ్రామంలో ఉద్రిక్తతకు దారి తీసింది. గ్రామంలోని ఇరు గ్రూపులు రాళ్లతో దాడి చేసుకున్నారు. ఈ దాడిలో పలువురు గాయపడ్డారు. వారిని భైంసా ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ముథోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తో పాటు పోలీసులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. అలాగే నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల వెంటనే తనతో పాటు ఇటీవల మహిళా కానిస్టేబుల్ తో ఏర్పాటు చేసిన శివంగి టీంతో సంఘటన స్థలానికి చేరుకున్నారు. దీంతో ఎక్కువ మంది గుమిగూడిన గ్రామ మహిళలను మహిళా పోలీసులు చెదరగొట్టారు. ఎస్పీ, అడిషనల్ ఎస్పీ అవినాష్ కూమార్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, తహశీల్దార్ శ్రీకాంత్ రంగంలోకి దిగి ఇరు గ్రూపులను సముదాయించారు. వారు వినకపోవడంతో పరిస్థితి చేయి దాటకుండా ఎస్పీ చాకచక్యంగా వ్యవహరించి వెంటనే సంఘటన స్థలం నుంచి తమ పోలీస్ సిబ్బందితో ఇరుగ్రూపులను చెదరగొట్టించారు. సంఘటన స్థలానికి ఎవరిని రాకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు పోలీసులు తీసుకున్నారు. ప్రభుత్వం భూమిలో అనుమతి లేకుండా ప్రతి



ష్ఠించిన బుద్ధ విగ్రహాన్ని భారీ పోలీసు భద్రత మధ్య రెవెన్యూ అధికారులు వెంటనే విగ్రహాన్ని తొలగించి, ముథోల్ తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. గొడవకు కారణమైన పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ ఆధ్వర్యంలో ముథోల్ సీఐ మల్లేష్‌తో పాటు భారీ సంఖ్యలో పోలీసులు బోరిగాం పికెటింగ్‌తో పాటు, పోలీస్ బందోబస్తును నిర్వహిస్తున్నారు.

### బోరిగాంలో 144 సెక్షన్ అమలు ..

బోరిగాం గ్రామంలో సోమవారం జరిగిన ఘటన నేపథ్యంలో గ్రామంలో రేపటి నుంచి 144 సెక్షన్ అమలులో ఉంటుందని ముథోల్ తహశీల్దార్ శ్రీకాంత్ తెలిపారు. గ్రామంలో ఏలాంటి ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదన్నారు. ప్రజలు ఒకేచోట ఎక్కువ మంది గుమికూడవద్దని సూచించారు.



### బోరిగాం ఘటనపై కేసు.. పలువురు అరెస్టు..

బోరిగాం గ్రామంలో సోమవారం జరిగిన ఘటనలో ఇరు వర్గాలకు చెందిన వారిపై కేసులు నమోదు చేసినట్లు ముథోల్ సిఐ మల్లేష్ తెలిపారు. ఇరువర్గాలకు చెందిన ఐదుగురిని ప్రస్తుతం అరెస్టు చేసినట్లు చెప్పారు. ఘటనలో పాల్గొన్న మరికొందరి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. విచారణ అనంతరం ఈ కేసులో ప్రమేయం ఉన్న మరికొందరిని త్వరలో అరెస్టు చేస్తామని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.



వృత్తి నైపుణ్యం పెంపొందించేందుకు

# అప్రెంటిస్ మేళా

## ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ దేవానంద్

**మందమర్రి, మే 12 (ప్రభాత సమాచారం)**
పారిశ్రామిక శిక్షణను పూర్తి చేసుకున్న అభ్యర్థులు వృత్తి నైపుణ్యం పెంచుకొనేందుకు అప్రెంటిస్ మేళా దోహదపడుతుందని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ దేవానంద్ అన్నారు. పట్టణంలోని ఐటిఐలో సోమవారం నిర్వహించిన ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ మేళాను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పారిశ్రామిక శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులు వివిధ సంస్థల్లో అప్రెంటిస్‌గా చేరడం ద్వారా వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకునే అవకాశం ఉంటుందని తద్వారా ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో వారు ఎంచుకున్న వృత్తుల్లో రాణించ వచ్చున్నారు. పారిశ్రామిక శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులు అప్రెంటిస్ మేళాను సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలని ఆయన కోరారు. కాగా పట్టణంలో నిర్వహించిన అప్రెంటిస్ మేళాలో ష్నైడర్ ఎలక్ట్రికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్, ఆదర్శ ఆటోమొబైల్స్ కరీంనగర్, ఎమ్మెస్ శ్రీనివాసరావు కంపెనీల ప్రతినిధులు పాల్గొనగా ఆయా సంస్థలో 132 ఖాళీలు ఉండగా ఐటిఐ పూర్తి చేసుకున్న 63 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 37 మంది ఎంపికయ్యారు.

# విధుల్లో చేరిన సంక్షేమ శాఖ అధికారులు

**నిర్మల్, మే 12 (ప్రభాత సమాచారం)**
టీజీపీఎస్సీ ద్వారా ఎంపికైన ముగ్గురు హాస్టల్ వార్డెన్లు సోమవారం విధుల్లో చేరినట్టు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టుల కోసం బీసీ సంక్షేమ శాఖ బీసీ హాస్టల్ సంక్షేమ అధికారుల ఉద్యోగాల నియామక ప్రక్రియ టీజీపీఎస్ ద్వారా నిర్వహించగా జిల్లాకు ముగ్గురిని కేటాయించినట్లు తెలిపారు. లోకేశ్వరం బీసీ హాస్టల్ సంక్షేమ శాఖ అధికారిగా శ్రీధర్ లింగాపూర్ సంక్షేమ శాఖ అధికారిగా లావణ్య, లక్ష్మణచందా సంక్షేమ శాఖ అధికారిగా ఇస్మాయిల్‌ను నియమించడంతో వారు వెంటనే వీధిలో చేరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ డివిజన్



అధికారి సత్యనారాయణ రెడ్డి పరిపాలన కాలిద్ హమ్మద్ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

# ఆధునిక పద్ధతులతో అధిక లాభాలు



**ఉట్నూర్, మే 12 (ప్రభాత సమాచారం)**
రైతులు సాంప్రదాయ విధానాలు వీడి ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులతో పాటు లాభాలు వస్తాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు సూచించారు. మండలంలోని షాంపూర్ గ్రామంలో సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయంలో తక్కువ యూరియా వాడకం, అవసరం మేరకు రసాయన మందులను వినియోగించడం, ఎరువులు, పురుగు మందులు, గడ్డి మందుల రసీదులను భద్రపరచడం, సాగు నీటి ఆదా చేయడం, పంట మార్పిడి పద్ధతి, చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడడం వంటి ఆరు అంశాల గురించి వివరించారు. జిల్లాలో సాగుచేసే ముఖ్యమైన పంట పత్తిలో అధిక సాంద్రత పద్ధతిలో సాగుపై చర్చించారు. మండల వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ వ్యవసాయంలో సాంకేతిక పద్ధతులు, ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను వివరించారు. ఉద్యాన అధికారి క్రాంతి కుమార్, మండల పశువైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్, సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రి ఎన్జీవో ప్రతినిధి సత్యనారాయణ, వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం సురేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్, టీచింగ్ అసోసియేట్స్ డాక్టర్ ఎస్ కిరణ్ రెడ్డి, డాక్టర్ మౌనిక, ఆయా శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల ద్వారా

# భూ సమస్యలకు పరిష్కారం

## నిర్మల్ జల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**ముథోల్, మే 12 (ప్రభాత సమాచారం)**
భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు దోహదపడతాయని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. కుంటాల మండలంలోని అంబుగాం గ్రామంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజలతో ముఖాముఖి మాట్లాడి, వారి భూసమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి చట్టం ద్వారా భూ రికార్డుల్లో తప్పులన్నీ సరిచేసి, భూమిపై యజమానులకు పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కుంటాల మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పేరు, విస్తీర్ణం లోపాలు, వారసత్వ హక్కులు, సర్వే నంబర్ల లోపాలు, హద్దుల వివాదాలు, భూసేకరణ సమస్యలపై ప్రజల దరఖాస్తులు స్వీకరించామని అన్నారు. దరఖాస్తులకు రశీదులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. హెల్ప్ డెస్క్, త్రాగునీరు వంటి సదుపాయాలను స్వయంగా పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. గ్రామస్తులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శి లేనందున ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన కలెక్టర్ రేపటిలోగా కార్యదర్శిని నియమి స్తామని తెలిపారు. రెవెన్యూ సదస్సుకు ఎక్కువ మంది ప్రజలు హాజర కావడం పట్ల కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. గ్రామస్తులను అభినందించారు. ఈ సదస్సులో భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, తహసీల్దార్ కమల్ సింగ్, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీరమా సత్యనారాయణ స్వామి కల్యాణోత్సవం

**ఆదిలాబాద్, మే 12 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని మంగమఠంలో సోమవారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీరమా సత్యనారాయణ స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ప్రధాన అర్చకులు దుబే వైభవ్ శర్మ, ఫణతుల ప్రవీణ్ శర్మ బృందం ఆధ్వర్యంలో స్వామివారికి కళ్యాణం జరిపించారు. ముందుగా శ్రీరమా సత్యనారాయణ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 108 జంటలు సత్యనారాయణ స్వామి వ్రతాల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు మహా ప్రసాదాన్ని అందించారు. కల్యాణ మహోత్సవంలో ఆలయ ఈవో చెల్లప్ప చంద్రశేఖర్, శ్రీ వేంకటేశ్వర స్వామి సేవా బృందం, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.





## అధికారిక లాంఛనాలతో
# సీఆర్పీఎఫ్ జవాన్‌కు వీడ్కోలు

- దేశ రక్షణలో జవాన్‌ల సేవలు మరువలేనివి..
- అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్
- జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించిన నేతలు..
- పార్థివ దేహంపై జాతీయ జెండాను కప్పి గౌరవ వందనం సమర్పించిన సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండర్ వినయ్ రెడ్డి, జవాన్లు



**బజార్‌హత్నూర్, మే 12 (ప్రభాత సమాచారం)**

సీఆర్పీఎఫ్ జవాన్‌గా జార్ఖండ్‌లో విధులు నిర్వహిస్తున్న మండలంలోని జాతర్ల గ్రామానికి చెందిన ఆర్క మేఘనాథ్ విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన పార్థివదేహాన్ని స్వగ్రామానికి సోమవారం ఉదయం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా స్థానికులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంతిమ యాత్రలో పాల్గొని నివాళి అర్పించారు. పోలీస్ స్టేషన్ నుంచి జాతర్ల గ్రామం వరకు యువకులు, గ్రామస్థులు, వివిధ పార్టీల నాయకులు జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ జాతర్లలో జరిగిన అంతః క్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జవాన్ మేఘనాథ్ భౌతికకాయానికి



పూలమాల వేసి నివాళి అర్పించారు. జవాన్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ కుటుంబానికి దూరంగా వెళ్లి దేశ సేవ చేసే అవకాశం దొరకడం అదృష్టమని, అనారోగ్యంతో జవాన్ మేఘనాథ్ చనిపోవడం బాధాకరమని పేర్కొన్నారు. దేశ సేవ చేసే భాగ్యం అందరికి దొరకదని మేఘనాథ్ దేశసే చేశారని ఆయన కొనియాడారు, మేఘనాథ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. గిరిజన శాఖ ద్వారా కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు ప్రభుత్వ లాంఛనాలతో సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండర్ వినయ్ రెడ్డి, జవాన్లు పార్థివ దేహంపై జాతీయ జెండాను కప్పి గౌరవ వందనం చేపట్టి దహన సంస్కారాలు చేపట్టారు.



## బీరప్ప కామహారతి
# కళ్యాణోత్సవం

**కుభీర్, మే 12 (ప్రభాత సమాచారం)**

కుభీర్ మండలంలోని పల్సి గ్రామంలో సోమవారం బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకుముందు బీరప్ప ఆలయంలో వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి సంవత్సరం పౌర్ణమి మాసాన్ని పురస్కరించుకొని, ఈ వేడుకలను నిర్వహిస్తుండగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద హాజరై మొక్కులను చెల్లించుకుంటున్నారు.

## నిర్మల్ జిల్లాలో నాలుగు
# గ్రంథాలయాలకు నిధులు

**నిర్మల్, మే 12 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలో నాలుగు గ్రంథాలయాలకు భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరు అయినట్టు జిల్లా గ్రంథాలయ చైర్మన్ అజ్జుమత్ అలీ తెలిపారు. జిల్లాలోని సోన్, దిలావర్‌పూర్, మామడ, సారంగాపూర్ మండల కేంద్రాల్లోని గ్రంథాలయాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.20 లక్షల చొప్పున నాలుగు గ్రంథాలయాలకు రూ.80 లక్షలను జిల్లా కలెక్టర్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు. జిల్లాలో అన్ని గ్రంథాలయాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయడం జరుగుతుందన్నారు.



# ఆదివాసీలు అన్ని రంగాల్లో ఎదగాలి





- చరిత్రను ఎవరూ మర్చిపోకూడదు
- కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల శిక్షణా కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోదండరాం

**జన్నారం, మే 12 (ప్రభాత సమాచారం)**

చరిత్రను ఎవరూ కూడా మర్చిపోకూడదని ఎమ్మెల్సీ కోదండరామ్ అన్నారు. సోమవారం జన్నారం హరిత రిసార్ట్స్ నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆదిలాబాద్ ఆదివాసుల జిల్లా అని పేర్కొన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భూమి పై శిస్తు వేశారని పేర్కొన్నారు. హక్కులు సాధనకు కొమురం భీమ్ ప్రాణత్యాగం చేశారని కొనియాడారు. అడవులు, పోడు భూములపై అనాదిగా ఆదివాసులకే హక్కులు ఉన్నాయని, గతంలో ఆదివాసీ నేతలు చాలా పోరాటాలు చేశారని ఆయన అన్నారు. భూమికోసం, విముక్తి కోసం ఆదివాసులు తెగించి కొట్లాడారన్నారు. ఆదివాసుల కోసం పేసా చట్టాన్ని తీసుకువచ్చారని, అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందన్నారు. హక్కుల కోసం ఆదివాసీలంతా చైతన్యవంతులు కావాలని, రాజకీయ, విద్యా పరంగా అన్ని రంగాల్లో ఆదివాసీలు ముందున్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ, అంబేద్కర్ కలలుగన్న భారతదేశ నిర్మాణం కోసం ఏఐసీసీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారన్నారు. ఆదివాసీల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతూ, హక్కులను కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ జాతీయ కన్వీనర్ రాహుల్ బాల్, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర జీసీసీ చైర్మన్ కోట్నాక తిరుపతి, ప్రోగ్రాం క్యాంపు ఇన్‌చార్జీ రానాప్రతాప్, పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ బి.కోటియానాయక్, రాష్ట్ర నాయకులు మల్లేశ్వరి, శ్రీకాంత్, శ్రీను, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్, వైస్ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, ఫసిహుల్ల, పొనకల్ సింగిల్ విండో చైర్మన్ రవి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజఫర్, మాణిక్యం, గిరిజన విభాగం జిల్లా అధ్యక్షుడు అజ్మీర నందు నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు లక్ష్మి పాల్గొన్నారు.

# సాగులో మార్పులు అలవాటు చేసుకోవాలి

### మండల వ్యవసాయ విస్తరణ అధికారి తిరుపతి

**మందమర్రి, మే 12 (ప్రభాత సమాచారం)**

అకాల వర్షాలు, వడగండ్లు తదితర ప్రకృతి వైపరీత్యాల ద్వారా జరుగు నష్టం నుండి బయట పడటానికి రైతులు పంట సాగు కాలంలో మార్పులను అలవాటు చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి కోరారు. సాగు కాలంలో పంట మార్పుల ద్వారా పంట నష్ట భయం లేకుండా ఉండవచ్చని రైతులకు సూచించారు. అదే విధంగా తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక రైతులు వరి పంటను సాగు చేస్తున్నారని వరి అధిక వినియోగంతో మానవాళికి ముప్పు వాటిల్లే ప్రమాదముందని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి అన్నారు. మండలంలోని చిర్రకుంట గ్రామంలో రైతులకు వరి పంట సాగుపై కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. మానవులు ఆహార ధాన్యంగా వినియోగించే వరి ప్రధానంగా అధిక నీటిని వినియోగించుకొని పండే పంట అని, పంట ఎదుగులలో వాయు రహిత బ్యాక్టీరియా సంగ్రహించే భార లోహాలైన ఆర్సెనిక్, కాడ్మియం, లెడ్ వంటి ద్వారా అనేక అనర్థాలు కలుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో చిత్రకుంట మాజీ సర్పంచ్ ఒడ్నాల కొమురయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా బౌద్ధ పౌర్ణమి

**ముథోల్, మే 12 (ప్రభాత సమాచారం)**

తానూరులో భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో సోమవారంబుద్ధ జయంతి వైశాఖ పూర్ణిమ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధుడు, డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు దీప ధూప పూజలు చేశారు. అదేవిధంగా పంచశీల త్రిశరణలను ఉపాసకులకు ఉపదేశించారు. ప్రముఖులు మాట్లాడుతూ సమాజంలో మైత్రి-ముదిత-కరుణ-ప్రజ్ఞ-శీల్ భావాలను పెంపొందించాలని సూచించారు. శాంతియుత మార్గమే అభివృద్ధికి బాటలు వేస్తుందని పేర్కొన్నారు.



# ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ - టెలిఫోన్, వాట్సాప్ ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరణ**





**నిర్మల్, మే 12 (ప్రభాత సమాచారం)**

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, భూ సమస్యలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు తదితర అంశాలపై ప్రజలు తమ వినతులను కలెక్టర్‌కు అందించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, ప్రతి దరఖాస్తును నిర్దీత గడువులో పరిష్కరించాలంటూ శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను శాఖల వారీగా క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, పరిష్కార వివరాలను రిమార్కుల విభాగంలో నమోదు చేయాలని సూచించారు. సమస్య పరిష్కారానికి సంబంధించిన సమాచారం దరఖాస్తుదారులకు తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన టెలిఫోన్ ప్రజావాణిలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫోన్లను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. దూర ప్రాంతాల ప్రజలు 91005 77132 నంబరును సంప్రదించి వాట్సాప్ ద్వారా సమస్యలు పంపవచ్చునని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల జాబితాను సిద్ధం చేయాలని, అభ్యంతరాలను స్వీకరించాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులను మండల స్థాయిలో త్వరితంగా పరిశీలించి బ్యాంకులకు పంపించాలని సూచించారు. అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ఉపాధి హామీ పనుల్లో తాగునీరు, టెంట్, ఓఆర్ఎస్ పొట్లాల అందుబాటును ఉంచాలన్నారు. ఇటీవల రుణాల మంజూరులో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ స్థానంలో నిలిచిన గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులకు, సిబ్బందికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

### భూ సమస్యల పరిష్కారానికే
## గ్రామ రెవెన్యూ సదస్సులు

**నిర్మల్, మే 12 (ప్రభాత సమాచారం)**

ప్రజల భూ సమస్యలను పరిష్కరించడమే గ్రామ రెవెన్యూ సదస్సుల లక్ష్యమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కుంటాల తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. కుంటాల మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి మండలంలోని అన్ని గ్రామాల్లో ఇప్పటికే నిర్వహించిన సదస్సులు నేటితో ముగిశాయని పేర్కొన్నారు. భూ సమస్యలపై ఇప్పటికీ దరఖాస్తులు చేయలేకపోయిన ప్రజలు మళ్ళీ నిర్వహించే గ్రామ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, తహసీల్దార్ కమల్ సింగ్, ఇతర రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ బడిలోనే పిల్లను చేర్పించండి



**ఖానాపూర్, మే 12 (ప్రభాత సమాచారం)**

ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని మస్కాపూర్ ఉపాధ్యాయులు సోమవారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయులు నరేష్, శేఖర్, ఇస్మాయిల్ తదితరులు పిల్లల వద్దకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి ప్రభుత్వ పాఠశాలల సద్విని యొక్క ప్రాధాన్యతను వివరిస్తున్నారు. వేసవి సెలవులు ఇంటింటికి తిరుగుతూ పాఠశాలలో పిల్లలను చేర్పించే విధంగా తల్లిదండ్రులను కోరుతున్నారు.

## ఉపాధి కూలీలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**మందమర్రి, మే 12 (ప్రభాత సమాచారం)**




మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్.రాజేశ్వర్ కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ పరివర్తన, నిషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మత్తు పదార్థాలపై ఉపాధి కూలీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామీణులు గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడు కోవాలన్నారు. గంజాయి వంటి వాటికి బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. మత్తు పదార్థాలు తీసుకొని ఉపాధి పనులకు రావద్దన్నారు. అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి పనులలో చేపట్టిన రోడ్డు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరీష్, ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



### ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ
## గడువు పొడగింపు

**నిర్మల్, మే 12 (ప్రభాత సమాచారం)**

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్దీకరణ రాయితీ గడువును ప్రభుత్వం మరోసారి పెంచినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్దీకరణలో 25 శాతం రాయితీ వెసులుబాటు గడువును ప్రభుత్వం ఈ నెల 31వ తేదీ వరకు పెంచినట్లు తెలిపారు. ఆమోదం పొందిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని దరఖాస్తులను క్రమబద్దీకరించుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

## సమస్యలను పరిష్కరించాలి



**ముథోల్, మే 12 (ప్రభాత సమాచారం)**

భైంసా పట్టణంలోని పలువార్డుల్లో నెలకొన్న సమస్యలను సత్వరం పరిష్కరించి, ప్రజానీకానికి మౌలిక వసతులు కల్పించాలని భైంసా మున్సిపల్ కమిషనర్ రాజేష్‌కు ఎమ్మెల్యే రామరావ్ పటేల్ సూచించారు. సోమవారం ఎమ్మెల్యే నివాసంలో కమిషనర్ తో పలు అంశాలపై చర్చించారు. ప్రతి వార్డుల్లో పరిశుభ్రత ఉండేలా చూడాలని, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ లను పూడ్చి తాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు.

## నేడు పాలిసెట్ ప్రవేశ పరీక్ష

**నిర్మల్, మే 12 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలో మంగళవారం పాలిసెట్ ప్రవేశపరీక్షలు నిర్వహిస్తున్నట్లు పాలిసెట్ కన్వీనర్ రమేష్ తెలిపారు. మొత్తం 8 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పరీక్ష ఉంటుందని, అభ్యర్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, ఎలక్ట్రానిక్ వస్తువులు నిషేధమన్నారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రం వద్ద బందోబస్తు ఉంటుందని దాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు.

# శ్రీవారి సేవలో ఆదిలాబాద్ జిల్లా వాసులు

**ఆదిలాబాద్, మే 12 (ప్రభాత సమాచారం)**



తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి వారిని ఎంతోమంది దర్శించుకుని తరిస్తారు. అయితే ఆ స్వామి వారి సన్నిధిలో వారం రోజులపాటు సేవ చేసే భాగ్యాం మాత్రం కొంత మందికే దక్కుతుంది.. శ్రీవారి సన్నిధిలోని క్యూలైన్లు, దేవాలయ పరిసరాలు తదితర చోట్ల విధులు నిర్వహించేందుకు వలంటీర్లను ఎంపిక చేస్తుంది టీటీడీ. ఎంపిక చేసిన వారు అన్నప్రసాద వితరణ, ఉద్యోగుల క్యాంటీన్, కూరగాయలు తరగడం, ఫుడ్ కోర్టు, గోసేవ, పూలంగి సేవ, వైకుంఠం-2లో అన్నప్రసాదం, క్యూలైన్లు, ఆరోగ్యం, విజిలెన్స్, కల్యాణ కట్ట, ఏఎన్సీ విచారణ, సప్తగిరి సత్రాలు, కొబ్బరికాయలు, పుస్తకాల విక్రయం, హెల్ప్‌డెస్క్, పాల పంపిణీ, ఆలయ శుభ్రత, తిరునామం ఇలా జనరల్ విభాగంలో పనిచేయాల్సి ఉంటుంది. అయితే తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు వారం రోజుల పాటు సేవ చేసుకునే భాగ్యాం ఆదిలాబాద్ జిల్లా వాసులకు దక్కింది.. జిల్లా కేంద్రానికి చెందిన ఆవుల నర్సింగ్ ఆధ్వర్యంలో తిరుమల తిరుపతిలో సేవలో ఆవుల వెంకన్న, కవుల వెంకన్న (పోతారెడ్డి) రెడ్డి, తిరుపతి, ఫిరంగి సుధాకర్, యశాంత్, నారాయణ, గద్దల రవి, రాజు, లింగారెడ్డి, విలాద్ శ్రీరామ్, సట్ల విలాస్ తదితరులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సేవల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం రోజుల పాటు తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో సేవ చేసుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. తిరుమల వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో భక్తులకు సేవ చేయడంతో ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, భక్తులకు టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలు సక్రమంగా అందుతున్నదీ, లేనిది సేవకులు పర్యవేక్షిస్తారని తెలిపారు.

# అంబేడ్కర్ మార్గం అనుసరణీయం



- ప్రపంచానికి చుక్కాని అంబేద్కర్ ఆలోచన
- భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి
- ప్రతీ గ్రామంలో విగ్రహాలు ఏర్పాటు చేయాలి.
- అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన అభినందనీయం
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**బెల్లంపల్లి, మే 12 (ప్రభాత సమాచారం)**

ప్రపంచానికి అంబేద్కర్ ఆలోచన విధానం చుక్కాని అని, అంబేద్కర్ ఐకాన్ ఆఫ్ నాలెడ్జ్ అని జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క కొనియాడారు. చాకపల్లి గ్రామంలో సోమవారం రూ.17 కోట్లతో నిర్మించిన మండల రహదారులు, రూ. 2.45 కోట్లతో బెల్లంపల్లి నుండి చాకపల్లి వరకు నిర్మించ తలపెట్టిన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ చీఫ్ ఇంజనీర్ ముడి మడుగుల శంకర్ చాకపల్లి గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్సీ దండే విట్టల్ తో కలిసి ఆమె ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ సభలో పాల్గొని సీతక్క మాట్లాడారు. అంబేద్కర్ రాజ్యాంగ పీఠికతో అణగారిన బడుగు బలహీన దళిత వర్గాలు ఆత్మగౌరవంతో జీవిస్తున్నారన్నారు. అంబేద్కర్ లేకపోతే దళిత గిరిజన ప్రజలకు బతుకు లేదన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం పుణ్యమే చాయివాలా మోడీ దేశానికి ప్రధాని అయ్యాడని పేర్కొన్నారు. గుజరాత్ మూడుసార్లు సీఎం అయ్యాడని గుర్తు చేశారు. అలాంటిది అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని నాశనం చేయడానికి కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశ హోం శాఖ మంత్రి అమిత్ షా సైతం పార్లమెంటులో అంబేద్కర్‌ను హేళన చేశాడని విమర్శించారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్నీ, తను రాసిన రాజ్యాంగాన్ని పాలకులు జీర్ణించుకోవడంలేదని అన్నారు. రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మహనీయుల స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పాలన్నారు. ప్రతి ఇంటిలో అంబేద్కర్ ప్రతిభను ఏర్పాటు చేసుకొని గౌరవించాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ చీఫ్ ఇంజనీర్ ముడి మడుగుల శంకర్ చాకపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించడం అభినందనీయమన్నారు. ఇంజనీర్ శంకర్ ను



ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో వెళితే ప్రతి ఒక్కరరూ ఉన్నతమైన అభివృద్ధిని సాధిస్తారన్నారు. చదువుతోటే ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందుతారని గుర్తు చేశారు. అంబేద్కర్ ను అంటరానిగా చూసినా ఆ సమాజంలో ఎంతో కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగాడన్నారు. అంతేకాదు ప్రపంచంలో గర్వించదగిన ప్రజాస్వామ్యానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించాడన్నారు.



చదువు వల్లనే అంబేద్కర్ ప్రపంచంలో గొప్ప వ్యక్తిగా నిలిచాడన్నారు. అంటరానితనాన్ని నిర్మూలించడానికి అంబేద్కర్ విశేషంగా కృషి చేశాడన్నారు. రాజ్యాంగం లేకముందు అనగారిన ప్రజలకు హక్కులు ఉండేవి కాదన్నారు. అంటరాని వారిగా అణచివేత గురయ్యారన్నారు. అణగారిన ప్రజలకు దళితులకు గిరిజనులకు ఆత్మగౌరవం అంబేద్కర్ రాజ్యాంగం తోటి అందించాడన్నారు. ప్రపంచంలో అంబేద్కర్ గొప్పదార్శ నీకుడని ప్రశంసించారు. పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు గడ్డం వంశీకృష్ణ, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఎమ్మెల్సీ దండే విటల్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల డిసిపి భాస్కర్, గిరిజన సంక్షేమ శాఖ చీఫ్ ఇంజనీర్ ముడిమడుగుల శంకర్, టీసీసీపీ రాష్ట్ర ప్రచార కన్వీనర్ నాతరి స్వామి, టీసీసీపీ సభ్యులు చిలుముల శంకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మునీమంద రమేష్, మాజీ ఎమ్మెల్యే సక్కు, ఆసిఫాబాద్ డిసీసీ అధ్యక్షుడు విశ్వ ప్రసాద్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు బొర్లకుంట పోచలింగం, ఉపాధ్యాయురాలు, వ్యాఖ్యాత ఎర్ర సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆపద సమయంలో భయభ్రాంతులకు గురికావద్దు

- మంచిర్యాల డీసీపీ భాస్కర్
- ఎస్టీపీపీలో పోలీసులు, సీఐఎస్ఎఫ్ మాక్ డ్రిల్





**జైపూర్, మే 12 (ప్రభాత సమాచారం)**

జైపూర్ ఎస్టీపీపీలో పనిచేస్తున్న ఉద్యోగులు అనుకోని సంఘటనలు సంభవించినప్పుడు భయభ్రాంతులకు గురికాకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ సూచించారు. సోమవారం ఎస్టీపీపీలోని పరిపాలన భవనంలో పోలీసులు, సీఐఎస్ఎఫ్ సిబ్బందితో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పహెల్గాం ఉగ్రదాడి అనంతరం ఇటీవల సరిహద్దుల్లో చోటు చేసుకుంటున్న పరిణామాల దృష్ట్యా ప్రతీఒక్కరు విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు తారసపడితే వారి ఆధార్‌కార్డును అడిగి పరిశీలించాలని సూచించారు. విధి నిర్వహణలో ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అస్వస్థతకు గురైనప్పుడు చేయాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. సీఐఎస్ఎఫ్ కమాండెంట్ సంచల్ సర్కార్, ఎస్టీపీపీ ఈడీ చెన్న కేశవుల చిరంజీవీ, జీఎం శ్రీనివాసులు, శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్, ఎస్ఐలు శ్రీధర్, శ్వేత, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**ఆసిఫాబాద్, మే 12 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ పట్టణంలోని సర్దార్ బస్తీ శివారులో సోమవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దుర్వాసన రావడంతో బస్తీ సమీపంలో వెళ్లి చూడగా గుర్తు తెలియని మృతదేహం కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని స్థానిక ఆస్పత్రికి మార్చురీకి తరలించారు.

## గిరి ప్రదక్షిణలో మాజీ ఎమ్మెల్యే

**లక్షెట్టిపేట, మే 12 (ప్రభాత సమాచారం)**

మున్సిపాలిటీ పరిధిలోని మోదెల రోడ్‌లో శంఖ చక్రములు, పట్టే నామాలతో స్వయంభువుగా వెలిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి గుట్ట వద్ద నిర్వహించిన గిరి ప్రదక్షిణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు సోమవారం హాజరై స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొడేటి శ్రీనివాస్ గౌడ్, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు



కొత్త వెంకటేశ్వర్లు, ఆవోపా అధ్యక్షులు కొత్త కిరణ్ కుమార్, చింతల శ్రీనివాస్, జగన్మోహన్ రెడ్డి, ఆలయ అడక్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## 20న సమ్మెను విజయవంతం చేయాలి

**బెల్లంపల్లి, మే 12 (ప్రభాత సమాచారం)**

దేశవ్యాప్తంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక వర్గాన్ని కోరారు. తాండూరులో సమ్మె పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసులి మాట్లాడుతూ సంపద సృష్టికర్తలు కార్మికవర్గం అని సంపద సృష్టికర్తలు కార్పొరేట్ వ్యాపారులు కాదని తెలిపారు. కానీ ఆ కార్మిక వర్గానికి హక్కులు లేకుండా చేసే కార్మిక చట్ట సవరణ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సహజ సంపదలను వెలికి తీసి ముడి సరుకుగా మార్చి దానిని వస్తువు వినియోగం లోకి మార్చేది కార్మికవర్గం అని ముడి సరుకులు వస్తూరూపంలోకి మార్చేది కార్పొరేట్ వ్యాపారులు కాదని తెలిపారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కోడ్‌లుగా చేసి కార్మిక వర్గానికి హక్కులు లేకుండా కేవలం కార్పొరేటు వ్యాపారవర్గాలకు అనుకూల కార్మిక చట్టసవర్లను వ్యతిరేకిస్తూ ఈ దేశ వ్యాప్త సమ్మె జరగబోతోంది వెంటనే కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని 4 కోడ్ లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సాలిగామ సంతోష్,హమాలీ సంఘం నాయకులు శ్రీనివాస్,మహేందర్, చందు, లక్ష్మణ్, వెంకటేష్,గణేష్, అంకేష్ పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

**ముథోల్, మే 12 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రమైనా ముధోల్‌కు చెందిన యండిఅజార్ అనే వ్యక్తి ఇటీవల కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడు. ఈ విషయం గ్రామస్థుల ద్వారా తెలుసుకున్న మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ ఛైర్మెన్ భోస్లే మోహన్ రావ్ పటేల్ సోమవారం ముధోల్ లోని బాధిత కుటుంబానికి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆనంతరం యండి అజార్ కుటుంబంకు అండగా ఉండాలనే ఉదేశ్యంతో మృతుని కుటుంబం కు మోహన్ రావ్ పటేల్ పటేల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.10వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో లో ముధోల్ మాజీ ఎంపీపీ జాధవ్ సుభాష్ పటేల్, ఏజాజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ చెక్కు అందజేత



**నిర్మల్, మే 12 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా నర్సాపూర్ (జి)మండలం రాంపూర్ గ్రామానికి చెందిన తోట గంగాధర్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం ఉద్యోగుల జీతాల ప్రత్యేక ప్యాకేజీ ద్వారా 15 లక్షలు పాలసీ, ప్రీమియం పాలసీకి చెందిన 2 లక్షల చెక్కును బ్యాంక్ మేనేజర్ రవి సభావత్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంకు ఇన్సూరెన్స్ పొందటం వల్ల భవిష్యత్తులో ఆసరాగా ఉంటుందని తెలిపారు.

### చుక్కా రామయ్య పాఠశాలలో
## సావరే ఖేడా విద్యార్థులకు చోటు

**కెరమెరి, మే 12 (ప్రభాత సమాచారం)**

మండలంలోని సావర్గా పీఎంశ్రీ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు చుక్కారామయ్య పాఠశాలలో సీటు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు రంగయ్య తెలిపారు. ఆరోతర గతిలో ప్రవేశానికి 5న పరీక్ష నిర్వహించగారాత్రి ఫలితాలు వెలువ డ్డాయి. 20 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా విశ్వనాథ్, గీత, అక్షిత, సిద్దార్థ, తుశార్ సీటు దక్కించుకున్నారు. సదరు విద్యార్థులకు ఇంజనీరింగ్ వరకు ఉచితంగా విద్యా బోధన చేస్తారని ఆయన పేర్కొన్నారు.

## అనారోగ్యంతో బలవన్మరణం

**ముథోల్, మే 12 (ప్రభాత సమాచారం)**



అనారోగ్యంతో బాధపడుతూ ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై శంకర్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని వట్టోలి గ్రామానికి చెందిన జాదవ్ వినోద్ (39) రెండేళ్లుగా వెన్నునొప్పితో బాధపడుతున్నాడు. అప్పటి నుంచి వ్యవసాయం, ఇతర పనులు చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నాడు. దీంతో మనస్తాపానికి గురయ్యాడు. ఆదివారం రాత్రి కుటుంబ సభ్యులతో భోజనం చేసి పైన ఉన్న గదిలో పడుకునేందుకు వెళ్లాడు. సోమవారం ఉదయం చూసేసరికి ఉరేసుకుని కనిపించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.

# జొన్నల కొనుగోళ్లలో.. దళారి.. సవారీ



**ఆదిలాబాద్ ప్రతినిది, మే 12 (ప్రభాత సమాచారం)**

జిల్లా వ్యాప్తంగా పలు మార్కెట్ యార్డుల్లో ప్రభుత్వం జొన్నల కొనుగోళ్లను ప్రారంభించి, మద్దతు ధర క్వింటాలుకు రూ. 3,371 చొప్పున సేకరిస్తున్నది. అక్రమాలకు అవకాశం లేకుండా కొనుగోళ్లు జరపాల్సిన అవసరం ఉందని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు. జిల్లా వ్యాప్తంగా దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. మద్దతు ధర రూ. 3,371 ఉండగా రూ.2,500లకు తీసుకుంటున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా 1.12 లక్షల ఎకరాల్లో పంట సాగవగా.. ఎకరాకు 18 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. ప్రభుత్వం ఎకరాకు 14 క్వింటాళ్ల వరకు పంట సేకరణ పరిమితి విధించగా.. మిగిలిన జొన్నలను రైతులు ప్రైవేటు వ్యాపారులు, దళారులకు తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. కౌలు రైతులు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో పంటను అమ్మే అవకాశం లేకపోవడం, పట్టాలు లేని భూములున్న రైతులు, క్రాప్ బుకింగ్ జరగని వారు దళారులకు పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకున్నది.

**దళారుల అక్రమ దందా షురూ..**

ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఎక్కువగా ఉండడంతో దళారులు అక్రమ దందాకు తెర లేపారు. ఇచ్చోడ మండలంలోని మాదాపూర్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన 258 క్వింటాళ్లు, ఇంద్రవెల్లి మండలంలోని హీరాపూర్‌లో అక్రమంగా తరలిస్తున్న 45 క్వింటాళ్ల జొన్నలను అధికారులు పట్టుకున్నారు. దళారులు గ్రామాలు, మండల, జిల్లా కేంద్రాల్లో తక్కువ ధరకు పంటను కొనుగోలు చేస్తారు. సాగు చేయని రైతులను గుర్తించి వారి పట్టాలు తీసుకుని విక్రయించి క్వింటాలుకు రూ.800 వరకు లాభం పొందుతారు. జిల్లాలో ఇటీవల ముగిసిన పత్తి కొనుగోళ్లలో భారీ అక్రమాలు జరిగాయి. రైతులు సాగు చేయకున్న వ్యాపారులు, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులు ములాఖత్ అయి అక్రమాలకు పాల్పడ్డారు. టెంపరరీ రిజిస్ట్రేషన్ పత్రాల జారీ వ్యవహారంలో ఆదిలాబాద్ మార్కెటింగ్ కార్యదర్శి మధూకర్, ఇచ్చోడ వ్యవసాయశాఖ అధికారిని సస్పెండ్ చేశారు.

**అధికారుల పర్యవేక్షణ లోపం...**

జొన్నల కొనుగోళ్లలో అధికారుల పర్యవేక్షణ లోపం కనపడుతున్నది. టాస్క్‌ఫోర్స్, విజిలెన్స్ కమిటీలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నా కమిటీలు కనిపించడం లేదు. కౌలు, గిరిజన రైతుల వద్ద నుంచి తక్కువ ధరకు పంటను కొనుగోలు చేస్తున్న దళారులు అక్రమంగా ఇతర రైతుల వద్ద నుంచి పట్టాలు తీసుకుని ప్రభుత్వ కేంద్రాల్లో విక్రయిస్తున్నారు. జొన్నల కొనుగోళ్లలో జిల్లా ఉన్నతాధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టి అసలైన రైతులు నష్టపోకుండా చూడాల్సిన అవసరం ఉంది.

# కమనీయం.. శ్రీలక్ష్మీనరసింహుడి కల్యాణం



**దిలావర్‌పూర్, మే 12 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కాల్వ గ్రామ పరిసర అటవీ ప్రాంతంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. విశ్వావసు నామ సంవత్సరంలో వైశాఖ శుద్ధ చతుర్దశి సోమవారం స్వామి వారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం నిత్యార్చన, అగ్ని ప్రతిష్ఠ, యజ్ఞ కార్యక్రమాలు, మధ్యాహ్నం ధ్వజారోహణం, బలిహరణ, గరుడ ముద్దల కార్యక్రమాలు జరిగాయి. స్వామి వారి ఉత్సవ విగ్రహాలను రథం, పల్లకిలో అలంకరించి కల్యాణ మంటపానికి తీసుకొచ్చారు. ఖానాపూర్‌కు చెందిన వేదపండితులు వాసుదేవాచార్యులు, చక్రపాణి నరసింహమూర్తి వేదమంత్రోచ్చారణలతో కల్యాణాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 10 వేల మంది భక్తులు తరలివచ్చి కల్యాణాన్ని తిలకించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ మహేందర్ నేతృత్వంలో భక్తులకు సౌకర్యాలు కల్పించారు. నిర్మల్ ఎమ్మెల్యే, బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఎస్పీ జానకీ షర్మిల, ఏఎస్పీ రాజేష్ మీనా స్వామివారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఐ కృష్ణ, ఎస్ఐ సందీప్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## బాసరలో హుండీ చోరీ

**- సీసీ కెమెరా వైర్లు కట్ చేసి దుండగలు**

**- ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు**

**ముథోల్, మే 12 (ప్రభాత సమాచారం)**

గోదావరి నదికి వెళ్ళు మార్గంలో ఉన్న శ్రీ కేదారేశ్వర అన్నపూర్ణ మాత ట్రస్ట్ మంగి రాములు మహారాజ్ ఆశ్రమంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు హుండీ చోరీ చేశారు. సీసీ కెమెరా వైర్లను కట్ చేసి దుండగులు చోరీకి పాల్పడ్డారు. సోమవారం ఉదయం హుండీ లేకపోవడం సీసీ కెమెరా వైర్లు కట్ చేసి ఉండడం గమనించిన ఆలయ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. ఏఎస్ఐ శ్యాముల్ పోలీస్ సిబ్బంది ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆలయం చుట్టు పక్కల ప్రాంతాల్లోని సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆశ్రమ నిర్వహకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

కిరాణా దుకాణంపై ఇన్‌ఫోర్స్‌మెంట్ దాడులు

## నల్లబెల్లం, పటిక స్వాధీనం

**ఉట్నూర్, మే 12 (ప్రభాత సమాచారం)**

ఏజెన్సీ కేంద్రంగా ఉట్నూర్‌లోని కిరాణా దుకాణంలో భారీ మొత్తంలో నల్ల బెల్లం, పటిక ఉన్న సమాచారం మేరకు ఇన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం దాడులు చేపట్టారు. ఇన్‌ఫోర్స్‌మెంట్ సీఐ అక్బర్ హుస్సేన్ తెలిపిన వివరాల ప్రకారం ఉట్నూర్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలోని రంగ గోవర్ధన్‌కు చెందిన కిరాణా దుకాణంను తనిఖీ చేస్తున్న విషయంలో అక్రమంగా నిల్వ చేసిన 129 కిలోల నల్ల బెల్లం, 5 కిలోల పటిక లభించిందని పేర్కొన్నారు. మండలంలోని పేర్కగూడ గ్రామంలో నాటు సారా అమ్ముతున్న రజిత వద్ద 2లీటర్ల సార ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రంగ గోవర్ధన్, రజిత లపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. కిరాణా దుకాణాల్లో నల్లబెల్లం, పటిక ఉంచిన, సరఫరా చేసిన, నాటు సారా తయారీ చేసి అమ్మిన వారిపై శాఖ పరంగా తగు చర్యలు తీసుకుంటారని తెలిపారు. దాడుల్లో ఇన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# '20న సమ్మె విజయవంతం చేయాలి'




**శ్రీరాంపూర్, మే 12 (ప్రభాత సమాచారం)**

20న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను సింగరేణి కార్మి కులు విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, ఐఎన్టీయూసీ కేంద్ర ఉపాధ్యక్షుడు జట్టి శంకర్‌రావు, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, సీఐటీయూ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఐఎఫ్‌ఎయూ ప్రధాన కార్యదర్శి కే. విశ్వనాథ్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే వీరభద్రయ్య పాల్గొన్నారు.

# మద్యం మత్తులో మిత్రుల మధ్య ఘర్షణ : ఒకరి మృతి

**బజార్‌హత్నూర్, మే 12 (ప్రభాత సమాచారం)**





యువకుల మధ్య జరిగిన గొడవలో ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. సీఐ వెంకటేశ్వర్రావు తెలిపిన వివరాల మేరకు దేగామలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అన్నదమ్ములు చందు, రాము, వినోద్ దొంగతనాలు చేశారని అదే గ్రామానికి చెందిన మడిగే తరుణ్(21)ప్రచారం చేశాడు. ఇదే విషయంలో సోమవారం శంకర్ గౌడ్ చెందిన తెల్లకల్లు బట్టిలో ఉన్న తరుణ్ను నిలదీశారు. మాటామాట పెరగడంతో బయటకు తీసుకువచ్చి వెనుకకు తో యడంతో తరుణ్ కిందపడి మృతి చెందాడు. మృతుని తండ్రి మడిగే సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. యువకుడి మృతితో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. డీఎస్పీ జీవన్రెడ్డి, బోథ్, ఇచ్చోడ సీఐలు వెంకటేశ్వర్ రావు, భీమేష్, బోథ్, ఇచ్చోడ, బాజార్‌హత్నూర్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది దేగామ గ్రామానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. గ్రామంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు.

# నేటి నుంచి ఉపాధ్యాయుల విడతల వారీగా శిక్షణ

నిర్మల్ జిల్లా డీఈఓ రామారావు



**నిర్మల్, మే 12 (ప్రభాత సమాచారం)**

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలన్న లక్ష్యంతో పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులకు వేసవి సెలవుల్లో విడతల వారీగా శిక్షణ ఇచ్చేందుకు జిల్లా విద్యాశాఖ, అకడమిక్ మానిటరింగ్ అధికారులు ఏర్పాట్లు చేశారు. మంగళవారం నుంచి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొదటి విడత శిక్షణ ప్రారంభం కానుంది. ఈ శిక్షణ ఉదయం 9:30 నుంచి సాయత్రం 5 గంటల వరకు కొనసాగనుంది. ఉపాధ్యాయుల హాజరు ఆన్‌లైన్ ద్వారా తీసుకుంటారు. శిక్షణకు ఎవరూ డుమ్మా కొట్టకుండా కేంద్రాల్లో జియోట్యాగింగ్ ఏర్పాటు చేశారు. శిక్షణకు హాజరయ్యే టీచర్లకు మధ్యాహ్న భోజనంతో పాటు రెండు పూటలా టీ, స్నాక్స్ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ స్కూల్ అసిస్టెంట్లకు రెండు విడతల్లో జిల్లా కేంద్రాల్లో ఇవ్వనున్నారు. ఎస్‌జీటీలకు మండల కేంద్రాల్లో ఈ నెల 19 నుంచి నిర్వహించనున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు నేటి నుంచి 17వ తేదీ వరకు విద్యాబోధన సామర్థ్యం స్థాయి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని నిర్మల్ జిల్లా డీఈఓ రామారావు తెలిపారు. శిక్షణకు ఉపాధ్యాయులు హాజరు కాకపోతే చర్యలు ఉంటాయని, జిల్లాలో నాలుగు కేంద్రాల్లో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.



## వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

**సిర్పూర్, మే 12 (ప్రభాత సమాచారం)**

వన్యప్రాణుల సంరక్షణ మన అందరి బాధ్యత అని ఎఫ్ఆర్‌వో ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. సిర్పూర్ మండలంలోని చీలపల్లి గ్రామ శివారులో చుక్క దుప్పిపై కుక్కలు దాడికి యత్నించగా దుప్పి తప్పించుకొని సమీపంలోని ఓ ఇంట్లో చొరబడింది. స్థానికులు గమనించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకుని అటవీశాఖ అధికారులు దుప్పికి ప్రథమ చికిత్స నిర్వహించి సమీప అటవీ ప్రాంతంలో వదిలేశారు.

## హనుమాన్ మాల స్వీకరించిన అరిగెల



**ఆసిఫాబాద్, మే 12 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని ఉత్తరవాహిని నది తీరంలోని కేస్లాపూర్ హనుమాన్ ఆలయంలో సోమవారం భాజపా సీనియర్ నాయకుడు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరరావు హనుమాన్ మాలను స్వీకరించారు. ఆలయ అర్చకుడు శిరీష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అరిగెలకు హనుమాన్ మాలధారణ వేశారు. ఈ నెల 22 జరిగే హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మాల వేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది దీపక్ కుమార్, ఆలయ కమిటీ అధ్యక్షులు గుండ వెంకన్న, నాయకులు శ్రీశైలం యాదవ్ ఉన్నారు.

## పదోన్నతితో మరింత బాధ్యత

**మంచిర్యాల, మే 12 (ప్రభాత సమాచారం)**

పదోన్నతితో విధుల్లో మరింత బాధ్యతలు పెరుగుతాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీ సిస్టేషన్లలో హెడ్ కానిస్టేబుళ్లుగా విధులు నిర్వర్తిస్తూ ఏఎస్సైగా పదోన్నతి పొందిన వారిని సోమవారం సీపీ కార్యాలయంలో అభినందించా రు. పదోన్నతి చిహ్నం అలంకరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ శాఖ లో పదోన్నతి ద్వారా స్థాయి తోపాటు బాధ్యత పెరుగుతుందని, క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం, గౌరవం పెంచే విధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం ఈ అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించాలి



**నిర్మల్, మే 12 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించాలని డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు ఆధ్వర్యంలో కలెక్టర్ అభిలాష అభినవ్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి ఎకరం స్థలం కేటాయించాలన్నారు. వినతిపత్రం ఇచ్చినవారిలో నిర్మల్ సీఏసీఎస్ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి, సారంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, నిర్మల్ పట్టణ అధ్యక్షుడు నందెడపు చిన్ను, మండల అధ్యక్షులు భుజంగా శ్రీనివాస్ రెడ్డి, ఓడ్నాల రాజేశ్వర్, గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి, బొల్లోజి నర్సయ్య, ఏనుగు లింగారెడ్డి, కొర్వ నవీన్, ఈటల శ్రీనివాస్, కొండ శ్రీనివాస్, గాజుల రవి కుమార్ ఉన్నారు.

## వైద్య సేవలందించడంలో నర్సులే కీలకం



**మంచిర్యాల, మే 12 (ప్రభాత సమాచారం)**

రోగులకు వైద్య సేవలు అందించడంలో నర్సుల పాత్ర కీలకమని మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి(జీజీహెచ్) సూపరింటెండెంట్ డాక్టర్ హరీశ్‌చంద్ర రెడ్డి అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలో సోమవారం లయన్స్ క్లబ్ సభ్యులు వి.మధుసూదన్రెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, మాతాశిశు ఆరోగ్య కేంద్రం, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో పనిచేస్తున్న 20 మంది నర్సులను శాలువాతో ఘనంగా సన్మానించి, ప్ర శంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవోలు డాక్టర్ భీష్మ, డాక్టర్ శ్రీమన్నారాయణ, డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్లు మేరి సుకన్య, ఉమ మహేశ్వరి, ఇన్నమ్మ, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

**రెడ్ క్రాస్ బ్లండ్ బ్యాంకులో..**

మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్లడ్ బ్యాంకులో నర్సులు బి.రజిత, బి.లావణ్య, ఈ.శిరీషలను శాలువాతో రెడ్ క్రాస్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సెక్రెటరీ చందూరి మహేందర్, ఎంసీ సభ్యులు వి. మధుసూదన్ రెడ్డి, యెడ్ల కిషన్, సభ్యులు పాల్గొన్నారు.

## అటవీ అధికారుల రక్తదానం



**మంచిర్యాల, మే 12 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ(టీజీఎఫ్‌ఏసీ) దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం అటవీ అధికారులు స్థానిక రెడ్ క్రాస్ సొసైటీ బ్లండ్ బ్యాంకులో రక్తదానం చేశారు. అటవీ అభివృద్ధి సంస్థ కాగజ్‌నగర్ డివిజనల్ మేనేజర్ శ్రావణి మాట్లాడుతూ రక్త దానంతో ఇతరుల ప్రాణాలు కాడవచ్చని, ఈ నెల 14వరకు దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. మంచిర్యాల రేంజ్ మేనేజర్ గోగు సురేష్ కుమార్, కాగజనగర్ రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ ఎడ్ల లక్ష్మణ్, బెల్లంపల్లి రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ సునిత, ఫీల్డ్ సూపర్వైజర్లు, వాచర్లు, డ్రైవర్లు రక్తదానం చేశారు. శ్రావణితోపాటు రక్తదాతలను రెడ్ క్రాస్ సొసైటీ నిర్వాహకులు మధుసూదన్ రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు

**ఉట్నూర్, మే 12 (ప్రభాత సమాచారం)**

గిరిజనుల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ఏవో దామోదర స్వామి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలనుంచి అర్జీలు స్వీకరించారు. ఉట్నూర్ మండలం ఫకీర్ గుట్టకు చెందిన కవిత ఉపాధి కల్పించాలని, లక్సెట్టిపేటకు చెందిన ఆత్రం అంజలి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికసాయం అందించాలని, బేల మండలం పీటగాంకు చెందిన శేషుబాయి బోర్వెల్ మంజూరు చేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఏవో సంబందిత శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మేనేజర్ శ్యామల, జేడీఎం నాగభూషణం, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## చిత్తగూడలో కొత్త కోడళ్ల భేటింగ్

**నార్నూర్, మే 12 (ప్రభాత సమాచారం)**

నార్నూర్ మండలంలోని చిత్తగూడలో తొడసం వంశస్తుల పెర్సపెన్ (పెద్ద దేవుడు) ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొడసం వంశానికి చెందిన కొత్త కోడళ్లతో భేటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కటోడ తొడసం మోతిరామ్, ఖందేవ్ ఆలయ కమిటీ చైర్మన్ తొడసం నాగోరావ్, నాగోబా ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావు పటేల్, మాజీ ఎంపీపీ మెస్రం రూపేవ్, తదితరులు పాల్గొన్నారు. ఉట్నూర్ మండలంలోని సాకెరలో సోయం వంశ కోడళ్ల భేటింగ్ నిర్వహించారు. సోయం వంశానికి చెందిన 86 మంది కోడళ్లు నూతన వస్త్రాలు ధరించి పూజల్లో పాల్గొన్నారు. అంతకు ముందు గ్రామానికి చేరుకున్న మాజీ ఎంపీ సోయం బాపురావుకు గ్రామస్తులు డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## ‘ఫోన్ పోతే ఆందోళన వద్దు’

### నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల

**నిర్మల్, మే 12 (ప్రభాత సమాచారం)**

మొబైల్ ఫోన్ పోతే ఆందోళన వద్దని, సంబంధిత పోలీస్ స్టేషన్లో లేదా మీ సేవ ద్వారా ఫిర్యాదు చేయాలని ఎస్పీ జానకీ షర్మిల సూచించారు. https://www.ceir.gov.in వెబ్ పోర్టల్ ద్వారా ఫోన్ ఆచూకీ తెలుసుకోవడం చాలా సులభమన్నారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోగొట్టుకున్న 52 మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ వెబ్సైట్ ద్వారా గుర్తించి, స్వాధీనం చేసుకున్న ఫోన్లను ఎస్పీ జానకీషర్మిల ప్రధాన పోలీస్ కార్యాలయంలో సోమవారం అందజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. మార్కెట్‌లో చౌకగా వస్తుందని, సెకండ్ హ్యాండ్ ఫోన్లు కొనే ముందు సీఈఐఆర్ వెబ్‌సైట్‌లో ఆ ఫోన్ ఐఎంఈఐ నంబర్ నమోదు చేసుకోవాలని తెలిపారు. సీఈఐఆర్ వైబ్సైట్ ద్వారా ఇప్పటి వరకు పోయిన 1,309 ఫోన్లు రికవరీ చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ఐటీ కోర్, వివిధ పోలీస్ స్టేషన్లకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.





## సమస్యల పరిష్కారానికి చర్యలు

### ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, మే 12 (ప్రభాత సమాచారం)**

బాధితుల సమస్యలను సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ పోలీస్ అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ నిర్వహించారు. జిల్లాలోని ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 30 మంది తమ సమస్యలను ఎస్పీకి విన్నవించారు. ఈ మేరకు ఆయన సంబంధిత అధికారులతో వెంటనే ఫోన్లో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఎలాంటి అత్యవసర సమయంలో అయినా బాధితులు డయల్ 100 లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలు దృష్టికి వస్తే 'డయల్ ఎస్పీ' కార్యక్రమంలో భాగంగా 8712659973 నంబర్కు సమాచారం అందించాలని సూచించారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో సీసీ కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారి కవిత పాల్గొన్నారు.

### గౌతమ బుద్ధుడి బోధనలు

## మానవాళికి ఆచరణీయం



**నిర్మల్, మే 12 (ప్రభాత సమాచారం)**

బుద్ధుని ఆశయాలతో ముందుకు సాగుదామని ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం సోఫీ నగర్ బుద్ధా విహార్లో నిర్వహించిన బుద్ధ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధుని మార్గంలో యువత పయనించాలన్నారు. అంతకుముందు జెండా ఆవిష్కరించి బుద్ధ విగ్రహానికి పూలమాల వేసి, నివాళి అర్పించారు. వైశాఖ పౌర్ణమిరోజే సిద్ధార్థ జననం, బుద్ధుడి జ్ఞానోదయం, మహాపరి నిర్యాణం పొందారని అన్నారు. మూడ నమ్మకాలకు తావులేకుండా శాస్త్రీయ దృక్పథంతో హేతుబద్ధంగా ఆలోచించినప్పుడే జీవమనుగడ, ఉనికికి, అభివృద్ధి సాధ్యమన్నారు. కమిటీ సభ్యులు, మాజీ సర్పంచులు,సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## స్క్రాప్ దుకాణంలో అగ్నిప్రమాదం

**ఖానాపూర్, మే 12 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ పక్కన ఉన్న శంకర్ స్క్రాప్ షాపు పాత ఇనుప సామాను దుకాణంలో యజమాని వెల్డింగ్ పనిచేస్తుండగా అకస్మాతుగా మంటలు చెలరేగాయి. గమనించిన యజమాని ఫైర్ స్టేషన్కు ఫోన్ చేయగా అధికారులు స్పందించి మంటలను ఆర్పి వేశారు. సుమారు రెండు లక్షల ఆస్తి నష్టం జరిగినట్టు అధికారులు అంచనా వేశారు. మంటలు ఆర్పడంలో అగ్నిమాపక సిబ్బంది జావిద్ అలీ, ఖదీర్ ఖాన్, హుస్సేన్, వెంకటేష్, శ్రీకాంత్ ఉన్నారు.



# నిబద్ధత, అంకితభావంతో నర్సుల సేవలు

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్, మే 12 (ప్రభాత సమాచారం)**

అన్ని వర్గాల ప్రజలకు అంకిత భావం, నిబద్ధతతో నర్సులు అందించే వైద్య సేవలు ఎన్నటి మరువలేనివని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఇంటర్నేషనల్ నర్స్ డే ను పురస్కరించుకొని సోమవారం ఆదిలాబాద్ రిమ్స్ ఆడిటోరియంలో నిర్వహించిన అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బెస్ట్ ఫ్రెండ్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వైద్యరంగంలో రోగులకు నర్సులు అందించే వైద్య సేవలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు.



## సైనికులకు మద్దతుగా ర్యాలీ




**బెల్లంపల్లి, మే 12 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ఆపరేషన్ సింధూర్ కీ సంఘీభావంగా సోమవారం రాత్రి ఆర్యవైశ్య, ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పాత బస్టాండ్ నుంచి మొదలైన ఈ ర్యాలీ పురవీధుల మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు కొవ్వొత్తులతో ప్రదర్శన సాగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## హౌస్ కీపింగ్ వర్కర్ల నిరసన

**ముథోల్, మే 12 (ప్రభాత సమాచారం)**

బాసర ట్రిపుల్ ఐటీలో హౌస్ కీపింగ్ నిర్వహిస్తున్న కార్మికులు తమ సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్నో సంవత్సరాల నుంచి తాము తక్కువ పనులు చేస్తున్నామని వేతనాలు పెంచాలని కార్మికులను అన్యాయంగా తొలగించవద్దని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే తమ డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగిందని న్యాయం చేయకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు.





## వైభవంగా వైశాఖ పౌర్ణమి జాతర

### - సత్యదేవుడిని దర్శించుకున్న భక్తజనం
### - సామూహిక సత్యనారాయణ వ్రతాలు

**దండేపల్లి, మే 12 (ప్రభాత సమాచారం)**

వైశాఖ పౌర్ణమిని పురస్కరించుకొని దండేపల్లి మండలం గూడెం సత్యనారాయణస్వామి దేవస్థానంలో సోమవారం వైభవంగా వైశాఖ పౌర్ణమి జాతర జరిగింది. ఉదయం నుంచే పలు జిల్లాల నుంచి వందలాది మంది భక్తులు గూడెం గుట్టకు తరలివచ్చి సత్యదేవుడిని దర్శించుకొని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ సమీపంలో గోదావరి నదిలో పుణ్యస్నానం ఆచరించారు. అనంతరం ఆలయానికి చేరుకొని సత్యదేవుడిని, పంచముఖ అంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. భక్తిశ్రద్ధలతో భక్తులు కుటుంబసమేతంగా నిత్యపూజలు, ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. 320మందికి పైగా భక్తులు కుటుంబ సమేతంగా సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరించారు. భక్తులకు ఇబ్బందులు తల్తెతకుండా ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఆలయ పర్యవేక్షుడు చంద్రశేఖర్ పేర్కొన్నారు.

### ప్లాస్టిక్ వ్యర్థాలతో

## వన్యప్రాణులకు హాని

**జైపూర్, మే 12 (ప్రభాత సమాచారం)**

అడవులు, ప్లాంటేషన్లలో ప్లాస్టిక్, ఇతర వ్యర్థపదార్థాలతో వన్యప్రాణులకు హాని కలుగుతుందని తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ డివి జనల్ మేనేజర్ శ్రావణి తెలిపారు. అటవీ అభివృద్ధి సంస్థ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం సాయంత్రం మండలంలోని కాన్కూర్ సమీపంలో నీలగిరి ప్లాంటేషన్లో ప్లాస్టిక్, ఇతర వ్యర్థ పదార్థాలను తొలగించే కార్యక్రమం చేపట్టారు.

# అర్జీలను పరిష్కరించడం అధికారుల బాధ్యత



**ఆదిలాబాద్, మే 12 (ప్రభాత సమాచారం)**

ప్రజలు ఎదుర్కొంటున్న భూసమస్యలతో పాటు వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, పింఛను, అంత్యోదయ కార్డులు, కొత్త పట్టా పాస్ పుస్తకాలు వంటి అనేక సమ స్యలపై వారు ఇచ్చిన అర్జీలను పరిష్కరించడం అధికారుల బాధ్యత అని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగంలో జిల్లా నలు మూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఒక 107 వివిధ సంస్థలపై దరఖాస్తులను స్వీకరించారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్యామల దేవితో కలిసి స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖల జిల్లా అధికారులకు అందజేశారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు నిర్వహించిన ప్రజాఫిర్యా దుల విభాగంలో స్వీకరించిన దరఖాస్తులు ఎన్ని పరిష్కా రమయ్యాయి, ఎన్ని పెండింగ్లో ఉన్నాయి.. పరిష్కారం కానీ సమస్యల పరిస్థితిపై అధికారులతో సమావేశం నిర్వ హించారు. దరఖాస్తులను పరిశీలించి ఎప్పటికప్పుడు ఆయా సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించి ప్రజల కు జవాబుదారి తనంగా ఉండాలని సూచించారు. ఇచ్చిన దరఖాస్తుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా సమస్యను పరిష్కరించినప్పుడే అధికారులకు గుర్తింపు ఉంటుందని తెలియజేశారు. ఇందులో ఆర్డీవో వినోద్ కుమార్, జెడ్పిసిఈఓ జితేందర్ రెడ్డి, డిఆర్డిఓ రాథోడ్ రవీందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, దళిత అభివృద్ధి శాఖ అధికారి సునీత, డిపిఓ, కలెక్టరేట్ ఏవో ఇతర జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.

### నిబంధనల ప్రకారం ధాన్యం

## కొనుగోలు చేయాలి

**జైపూర్, మే 12 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల వద్ద నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ నిర్వాహకులకు సూచించారు. సోమవారం మండలంలోని షెట్పల్లి, నర్సింగాపూర్, కుందారం, కిష్టాపూర్, పౌనూరు, శివ్వారం, వేలాల గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి నిర్వహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తాగునీరు, నీడ, సౌకర్యాలు కల్పించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైసు మిల్లులకు తరలించాలని సూచించారు. అనంతరం ఇందారం గ్రామంలోని విద్యుత్ సబ్స్టేషన్కు ఏర్పాటుకు తహసీల్దార్ వనజారెడ్డితో కలిసి స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో ఏపీఎం రాజ్కుమార్, ఆర్ఐ తిరుపతి పాల్గొన్నారు.





## NTR ఫ్యామిలీ నుంచి యంగ్ హీరో ఎంట్రీ..

నందమూరి ఫ్యామిలీ నుంచి మరో వారసుడు హీరోగా రాబోతోన్నాడు. నందమూరి హరికృష్ణ మనవడు, జానకిరామ్ కుమారుడు హీరోగా కొత్త సినిమా రెడీ అయింది. తారక రామారావు హీరోగా వై.వి.ఎస్.చౌదరి దర్శకత్వంలో కొత్త సినిమాను ఇప్పటికే ప్రకటించారు. ఇవాళ ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో గ్రాండ్ లెవెల్లో ప్రారంభమైంది. సోమవారం NTR ఘాట్ వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా భువనేశ్వరి, లోకేశ్వరి, పురందేశ్వరిలతో పాటు ఎన్టీఆర్ ఫ్యామిలీ సభ్యులు అటెండ్ అయ్యారు. ఈ మేరకు నారా భువనేశ్వరి క్లాప్ కొట్టి నటీనటులను అభినందించారు. ఈ చిత్రాన్ని యలమంచలి గీతా ఎన్టీఆర్ (న్యూ టాలెంట్ రోర్స్) బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఈ సినిమా కోసం వెతికి వెతికి ఒక అచ్చమైన తెలుగు అమ్మాయిని హీరోయిన్‌గా సెలెక్ట్ చేశారు. వీనా రావు అనే అమ్మాయి ఈ మూవీతో హీరోయిన్‌గా టాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చింది. హీరో హీరోయిన్లు ట్రెడిషనల్ లుక్‌లో ఈ వేడుకకు హాజరయ్యారు. ప్రస్తుతం అందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇదిలా ఉంటే జానకి రామ్ కొడుకు నందమూరి తారకరామారావు సినిమాల్లోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. ఈ మేరకు ఆయన ఆల్ ది బెస్ట్ తెలిపారు.



## అద్దాలతో కేతిక క్రేజీ

యంగ్ బ్యూటీ కేతిక శర్మ సోషల్ మీడియాలో మరో క్రేజీ ఫొటో షూట్ షేర్ చేసింది. స్టైలిష్ అవుట్ ఫుట్ లో ఈ ముద్దుగుమ్మ ఫోజులు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఫొటోకొక్క ఫోజిస్తూ కుర్రాళ్లను ఫిదా చేస్తోంది ఈ బ్యూటీ.. ఈ ఫొటోలు చూసిన వారంతా క్యూట్, క్రేజీ అంటూ కామెంట్లు పెడుతున్నారు. చాలా గ్యాప్ తర్వాత ఇటీవలే 'సింగిల్' సినిమాతో అందుకుంది కేతిక.. మరి ఈ సినిమా కేతిక వరుస ఆఫర్లు అందుకోనుందా? చూడాలి. కేతిక తెలుగులో రొమాంటిక్, రంగ రంగ వైభవంగా వంటి సినిమాల్లో మెరిసింది. సోషల్ మీడియాలో ఎల్లప్పుడూ యాక్టీవ్ కనిపించే ఈ బ్యూటీకి 3 మిలియన్ పైగా ఫాలోవర్లు ఉన్నారు. డైరెక్టర్ పూరీ జగన్నాథ్ కొడుకు ఆకాష్ పూరి సరసన 'రొమాంటిక్' మూవీతో టాలీవుడ్ లో అడుగుపెట్టింది కేతిక శర్మ.



## ఒకే ఫ్రేమ్‌లో 19 మంది టాలీవుడ్ యంగ్ డైరెక్టర్స్

టాలీవుడ్ హీరోలంతా ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే ఆ కిక్కే వేరు. వారిని చూసి అభిమానులు మురిసి పోతూ ఉంటారు. ఇక డైరెక్టర్లకు కూడా ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. తమ డైరెక్టర్ సినిమా వస్తుందంటే.. జోరుగా సందడి సందడి చేస్తారు. మరి ఆ డైరెక్టర్లంతా ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే ఎలా ఉంటుంది. అదిరిపోతుంది కదూ.. తాజాగా అలాంటిదే జరిగింది. టాలీవుడ్ యాంగ్ డైరెక్టర్లంతా ఒకే చోట కనిపించి ఫ్యాన్స్‌కు సర్‌ప్రైజ్ అందించారు. శైలేష్ కొలను. బుచ్చిబాబు సానా. చందు మొండేటి. పవన్ సాధినేని. సందీప్ రాజ్. హసిత్ గోలి. రాహుల్ సంకృత్యాన్. భరత్ కమ్మ. వినోద్ అనంతోజు. వివేక్ ఆత్రేయ. వెంకీ కుడుముల. అనుదీప్. ఆర్ఎస్ జే స్వరూప్ శ్రీరామ్ ఆదిత్య. సాయి రాజేష్. మున్నా. వశిష్ఠ. సాగర్ కె చంద్ర డైరెక్టర్లు అందరూ కలిసి ఒకే చోట కనిపించడం తో కారణం ఏంటా? అని అంతా గుసగుసలాడుకుంటున్నారు. అయితే వీరంతా ఒకే చోట కలవడానికి ఒక కారణం ఉంది. రీసెంట్‌గా దర్శకుడు శైలేష్ కొలను నాచురల్ స్టార్ నానితో 'హిట్ 3' మూవీ తీసి బ్లాక్ బస్టర్ హిట్ కొట్టేశాడు. ఇందులో భాగంగానే అతడు తన తోటి డైరెక్టర్స్ అందరినీ ఒక చోట కలిశాడు. అందుకు సంబంధించిన ఫొటోలను తన ట్విట్టర్ (ఎక్స్) ఖాతాలో పంచుకున్నాడు. ఈ మేరకు ఆ పోస్టుపై తన మనసులో మాటలను రాసుకొచ్చాడు. "చాలా కాలంగా మేము కలిసి ఉండాలనుకుంటున్నాము. నా సినిమా విజయాన్ని కష్ట సమయాల్లో నాకు తోడుగా నిలిచిన ఈ వ్యక్తులతో పంచుకోవడం కంటే మంచి మార్గం ఏముంటుంది. మీకు ఇది తెలియకపోవచ్చు కానీ టాలీవుడ్ ఫిల్మ్ ఇండస్ట్రీ (TFI)లోని ఈ దర్శకుల బృందం ఎప్పుడూ టచ్‌లో ఉంటుంది. ఒకరినొకరు కలుసుకుని యోగక్షేమాలు తెలుసుకుంటాం. సినిమాలను సెలబ్రేట్ చేసుకుంటాం. మేమంతా ఒక కుటుంబం" అంటూ తెలిపాడు.



# ధోనీ వల్లే నా కెరీర్ ఎండ్..

టీమిండియా మాజీ కెప్టెన్, చెన్నై సూపర్ కింగ్స్ మహేంద్ర సింగ్ ధోనీ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అయితే స్టార్ హీరోయిన్ లక్ష్మీ రాయ్ ధోనీపై సంచలన ఆరోపణలు చేశారు. గతంలో తనకు, ధోనీకి రిలేషన్ ఉందని వార్తలు వచ్చాయని.. వాటి వల్ల తన కెరీర్ ఎండ్ అయిపోయిందని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ రూమర్ తన జీవితంలో ఇప్పటికీ మారని ఒక మచ్చలా ఉండిపోతుందని వాపోయారు. భవిష్యత్తులో తన పిల్లలు ధోనీతో రిలేషన్ ఏంటి? ఈ వార్తలు ఏంటని అడిగితే వారికి నేను ఏం సమాధానం చెప్పాలో తెలియడం లేదని లక్ష్మీ రాయ్ బాధపడ్డారు. ఇప్పటికీ అయినా ఇలాంటి పిచ్చి వార్తలు రాయడం ఆపండని లక్ష్మీ రాయ్ మండిపడ్డారు. ఇదిలా ఉండగా.. ధోనీ టీ20 ప్రపంచ కప్ గెలిచిన సమయంలో కొందరు హీరోయిన్లతో డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. అందులో బాలీవుడ్ హీరోయిన్ దీపికా పదుకొనే, లక్ష్మీ రాయ్ కూడా ఉన్నారు. దీపికాతో కూడా కొన్ని రోజులు డేటింగ్ చేసినట్లు అప్పట్లో వార్తలు బాగా వచ్చాయి. అలాగే హీరోయిన్ లక్ష్మీ రాయ్‌తో కూడా డేటింగ్‌లో ఉన్నట్లు రూమర్స్ వచ్చాయి. వీరిద్దరూ కలిసి పబ్బులు, పార్టీలకు కూడా వెళ్లారని ఫొటోలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ క్రమంలోనే లక్ష్మీ రాయ్ ఇటీవల ఓ ఇంటర్వ్యూ ఇస్తూ.. రూమర్స్‌పై మండిపడ్డారు.

## సింగరేణి సీఎండీ బలరామ్ నాయక్‌కు

# ఐఐఐఈ పర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ పురస్కారం

**మంచిర్యాల, మే 12 (ప్రభాత సమాచారం)**
బహుముఖ విస్తరణ ప్రణాళికలతో సింగరేణి సంస్థ ఉన్నతికి కృషి చేస్తున్న సంస్థ సీఎండీ ఎన్.బలరాంకు ఇండియన్ ఇనిస్టిట్యూట్‌ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్ (ఐఐఐఈ) వారు ప్రతిష్టాత్మక పర్ఫార్మెన్స్ ఎక్స్ లెన్స్ పురస్కారాన్ని ప్రకటించారు. మేఘాలయ రాజధాని షిల్లాంగ్‌లో జరిగిన 25వ జాతీయ స్థాయి ముఖ్య కార్యనిర్వహణ అధికారుల సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ తరఫున అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్, ఐఐఐఈ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు భాస్కర్ ఈ పురస్కారాన్ని స్వీకరించారు. షిల్లాంగ్ లో ప్రదానం చేసిన ఈ అవార్డును సోమవారం సింగరేణి భవన్ లో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్ డి ఎం సుభానీ, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ భాస్కర్ సంస్థ సీఎండీకి అందజేశారు. సింగరేణి సీఎండీగా ఎన్.బలరామ్ గత 2024-25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి బహుముఖ విస్తరణ కోసం వినూత్న ప్రాజెక్టులు ప్రారంభించారని, సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం చేపట్టిన కోటి రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయం కల్పించడం, సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఒడిశాలో నైనీ ప్రాజెక్టు ప్రారంభానికి చూపిన చొరవ, సంప్రదాయేతర ఇంధన వనరుల రంగంలోనూ సింగరేణిని ముందుకు తీసుకెళ్తుండటం తదితర అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని అవార్డును ప్రకటించినట్లు నిర్వాహకులు తెలిపారు. అదే విధంగా కంపెనీ విభాగంలోనూ మంచి టర్నోవర్‌ను, లాభాలను సాధిస్తున్న సింగరేణి సంస్థకు కూడా కంపెనీల విభాగంలో పర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డును అందించారు. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ సంస్థకు పర్ఫార్మెన్స్ ఎక్సలెన్స్ అవార్డు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు ప్రతీ ఉద్యోగి శ్రమకు లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు. సంస్థ ఉన్నతి కోసం ఉత్పాదకత పెంచేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయడం ద్వారా మరింత గుర్తింపు లభిస్తుందన్నారు. 25 వ జాతీయ స్థాయి ముఖ్య కార్యనిర్వహణ అధికారుల సమావేశంలో మేఘాలయ ప్రిన్సిపల్ సెక్రటరీ సంపత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కోల్ ఇండియా, ఎన్ ఎం డీసీ, మజ్గావ్ డాక్ యార్డు, భెల్, బీపీసీఎల్, ఎం సీఎల్, హెచ్ ఏఎల్ తదితర సంస్థల నుంచి పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇండ్ల

# ఫిర్యాదులకు ప్రత్యేక కౌంటర్

**ఆదిలాబాద్, మే 12 (ప్రభాత సమాచారం)**
ఇందిరమ్మ ఇళ్ల ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్ సమావేశ మందిరం వద్ద సోమవారం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు. జెడ్పీ, మున్సిపల్, హౌసింగ్ శాఖల ఉద్యోగులు మధ్యాహ్నం 2గంటల వరకు అందుబాటులో ఉండి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఆదిలాబాద్ పట్టణంతో పాటు వివిధ మండలాల నుంచి 25 ఫిర్యాదులు అందాయి. ఇందులో అత్యధికంగా అనర్హులకే ఇళ్లు కేటాయించారని పేర్కొనడం గమనార్హం. కాగా గత సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఇందిరమ్మ ఇళ్లపైనే అత్యధిక ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో కలెక్టర్ స్పందించి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తదుకనుగుణంగా మున్సిపల్ ఆధ్వర్యంలో కౌంటర్ అందుబాటులోకి తెచ్చారు.

## బాదనకుర్తిని పర్యాటక

# క్షేత్రంగా అభివృద్ధి చేయాలి



**ఖానాపూర్, మే 12 (ప్రభాత సమాచారం)**
బుద్ధుడి శిష్యుడు విడిది చేసిన ఖానాపూర్ మండలం బాదనకుర్తిని పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేయాలని పలువురు వక్తలు కోరారు. బుద్ధపూర్ణిమ సందర్భంగా బాదనకుర్తిలోని బుద్ధుని విగ్రహం వద్ద సోమవారం వేడుకలు నిర్వహించారు. బుద్ధుని శిష్యుడు బాదనకుర్తి గ్రామంలో విడిది చేస్తూ తెలంగాణతోపాటు ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు బౌద్ధం విస్తరింపజేశారని తెలిపారు. గత ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని బౌద్ధ క్షేత్రంగా మారుస్తామని హామీ ఇచ్చి విస్మరించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో సత్యపరిశోదక్ సమాజ్, బామ్ సేఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బట్టి చెన్నయ్య, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేశ్ రక్షక, మాజీ సర్పంచ్ పార్శపు శ్రీనివాస్, బుద్దిస్ట్ ఇంటర్నేషనల్ నెట్వర్క్ జిల్లా అధ్యక్షుడు మాదారపు రాములు, నాయకులు రాము, గంగన్న, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో కేసులు

# పరిష్కరించుకోవాలి

### సీనియర్ సివిల్ జడ్జి రాధిక

**నిర్మల్, మే 12 (ప్రభాత సమాచారం)**
జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జూన్ 14న నిర్వహించే లోక్‌అదా లత్లో కేసులు పరిష్కరించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి జి. రాధిక సూచించారు. జిల్లా కేంద్రంలోని సివిల్ కోర్టులో సోమవారం మీడియాతో మాట్లాడారు. లోక్‌అదాలత్లో రాజీ మార్గంలో కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. ఇందులో క్రిమినల్, సివిల్, భూతగాదాలు, రోడ్డు ప్రమాదం, వివాహ, కుటుంబ తగాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పరిష్కరించుకోవచ్చని వివరించారు.

## 'విద్యుత్ గ్రీవెన్స్'

# సద్వినియోగం చేసుకోండి

### ఎస్ఈ జేఆర్ చౌహాన్



**ఆదిలాబాద్, మే 12 (ప్రభాత సమాచారం)**
విద్యుత్ వినియోగదారుల సమస్యల పరి ష్కారామే ధ్యేయంగా చేపట్టిన విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రాన్స్‌కో ఎస్ఈ చౌహాన్ అన్నారు. సోమవారం తన కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ, 2024 జూన్ 17న శ్రీ కారం చుట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు 754 ఫిర్యాదులు అందగా 699 పరిష్కరించామన్నారు. విద్యుత్ బిల్లులు, మీటర్లు, కరెంట్ సరఫరాలో హెచ్చు తగ్గులు, కేట గిరీ, పేరు మార్పు, ప్రమాద భరిత స్తంభాలు వంటి ఫిర్యాదుల్లోని సమస్య తీవ్రత ప్రకారం అప్పటికప్పుడు పరిష్కరించినట్లు తెలిపారు. కొన్ని సమస్యలను సమయం తీసుకొని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సర్కిల్ పరిధిలోని డివిజన్ ఆఫీస్, ఈఆర్వో, సబ్ డివిజన్ ఆఫీస్, సెక్షన్ ఆఫీస్లలో ఈ ప్రజావాణి ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, సర్కిల్ కార్యాలయంలో అదే రోజు మధ్యాహ్నం 3 నుంచి 5గంటల వరకు ఫిర్యాదులు అందించవచ్చన్నారు. గ్రీవెన్స్‌లో అందిన సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# సేవకు ప్రతీక ఫ్లోరెన్స్ నైటింగేల్



## జీజీహెచ్ ఘనంగా నర్సుల దినోత్సవం

**నిర్మల్, మే 12 (ప్రభాత సమాచారం)**
సేవకు ప్రతీక ఫ్లోరెన్స్ నైటింగేల్ అని జిల్లా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్సింగ్ అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం పురస్కరించుకుని సోమవారం ఆస్పత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సేవాతపనతో నర్సులు పని చేస్తున్నారని తెలిపారు. రోగుల ప్రాణాలను కాపాడడంలో వారే కీలకంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఆస్పత్రులకు వచ్చే వారికి వైద్యులతో పాటు నర్సులు సేవలందిస్తారని వారి సేవలు వెలకట్టలేనివని అన్నారు. కార్యక్రమంలో సునీల్ కుమార్ రాథోడ్, విశ్వనాథ్, గణేశ్, నర్సింగ్ సూపరింటెండెంట్ వనజ, విజయలక్ష్మి, అపర్ణ, కమలమ్మ, రక్తనిధి సిబ్బంది రాకేశ్ పాల్గొన్నారు.

### జిల్లా ప్రసూతి ఆస్పత్రిలో..

జిల్లా ప్రసూతి ఆస్పత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి నర్సింగ్ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందించడంలో నర్సుల సేవలు వెలకట్టలేనివన్నారు. కార్యక్రమంలో డాక్టర్ విద్యుల్లత, నర్సింగ్ పర్యవేక్షకులు ధనలక్ష్మి, విజయలక్ష్మి, వైద్యులు, నర్సింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నర్సుల దినోత్సవం

**ఆసిఫాబాద్, మే 12 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో సోమవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నర్సులు కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభా కాంక్షలు చెప్పుకున్నారు. అనంతరం ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సూపరింటెండెంట్ ఇందుమతిని శాలువాతో సన్మానించారు. వా రు మట్లాడుతూ ప్రేమ, ఓర్పు, సహనం కలిగిన అమ్మకు ప్రతిరూపంగా నర్సులు నిలుస్తున్నారన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో తక్కువ వేతనంతోనూ సేవాభావంతో విధులు నిర్వర్తిస్తున్నారని గుర్తు చేశారు. సమాజా నికి నర్సులు అందిస్తున్న సేవలకు గుర్తుగా, ఫ్లోరెన్స్ నైటింగల్ జయంతి రోజున అంతర్జాతీయ నర్సుల దినోత్సవం నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు ప్రసాద్, స్రవంతి, ప్రసాద్, హెడ్ నర్స్ సఫియా, న ర్సింగ్ ఆఫీసర్స్ శ్రీదేవి, ఏసుకరుణ, కుసుమరాణి, భాగ్యలక్ష్మి, లలిత, పద్మ, హేమలత, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను

# జయప్రదం చేయండి

**ఆదిలాబాద్, మే 12 (ప్రభాత సమాచారం)**
20న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ కోరారు. జిల్లా కేంద్రంలోని యూనియన్ జిల్లా కార్యాలయంలో సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఖాసీం, అఫ్రోజ్ పాల్గొన్నారు.



# యుద్ధం ఆగదు

- పాక్ అంతు చూస్తాం
- దాడులు చేస్తే ఊరుకోం
- టెర్రరిస్టులను ఏరేస్తాం
- ఆపరేషన్ సిందూర్‌తో బుద్ధి చెప్పాం
- పాక్ ఎయిర్‌బేస్‌లపై దాడి చేశాం
- మన మిస్సైళ్లు విధ్వంసం సృష్టించాయ్
- పాక్ ఎప్పటికైనా సర్వనాశనమే
- ఉగ్రవాదమే వారికి పెద్ద శత్రువు
- ప్రధాని మోదీ సంచలనం



ప్రభాత సమాచారం, హైదరాబాద్

టెర్రరిస్టులు కలలో కూడా ఊహించనంత దారుణంగా మన సైన్యం వారిని దెబ్బతీసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇక ముందు పాకిస్తాన్ ఎలాంటి దుస్సాహసానికి పాక్ తెగబడినా చావు దెబ్బ తప్పదని హెచ్చరించారు. భారత సైనికుల పరాక్రమం, సాహసాలకు సెల్యూట్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం సోమవారం ఆయన జాతినుద్దేశించి ప్రసంగించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ చర్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుదముట్టిస్తామని స్పష్టం చేశారు. 'న్యూక్లియర్ బ్లాక్‌మెయిలింగ్'కు పాల్పడితే సహించేది లేదని పాకిస్థాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని ప్రకటించారు.

**పాక్ రక్షణ వ్యవస్థలన్నీ నాశనం చేశాం**

'గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని, సంయమనాన్ని చూస్తున్నాం. నిఘా వర్గాల సామర్థ్యం, శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మనదేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమాన్ని దేశం చూసింది. భారత రక్షణ దళాలు చూసిన ధైర్య సాహసాలు దేశానికి తలమానికం. పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరు అడిగి మరీ కుటుంబ సభ్యుల ముందే కాల్చి చంపారు. ఈ ఉగ్రదాడితో దేశమంతా నివ్వెరపోయింది. ఉగ్రవాద దాడులపై ప్రతి హృదయం జ్వలించింది' రెండున్నర దశాబ్దాలుగా పాక్‌లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను ఒక్క దెబ్బతో భారత్ తుడిచిపెట్టింది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్ నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రతండాలను తుదముట్టించింది. భారత్ దెబ్బకు పాక్ నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయింది. అచేతనావస్థకు చేరుకుంది. దాడులతో ఏటూ పాలుపోని పాక్.. భారత్‌లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది. పాక్ నుంచి ప్రయోగించిన డ్రోన్లు, మిసైళ్లను భారత్ క్షిపణి రక్షణ వ్యవస్థ సరిహద్దులు దాటకుండానే కూల్చేసింది. పాక్ రక్షణ వ్యవస్థలను భారత క్షిపణులు ఛిన్నాభిన్నం చేశాయి. పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో భారత్ మిసైళ్లు విధ్వంసం సృష్టించాయి'అని అన్నారు.

**పాకిస్థాన్ బతికి బట్టకట్టాలనుకుంటే.. మోదీ సీరియస్ వార్నింగ్**

'ఎలాంటి దుస్సాహసానికి పాక్ తెగబడినా మన దళాలు చావు దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని విస్పష్టంగా చెప్పాయి. ఉగ్రవాదంపై భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయి. పాకిస్థాన్ అణు బ్లాక్‌మెయిలింగ్ ఇక సహించేది లేదు. అణుశక్తి, అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే, భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ఉగ్రవాదం ఏ రూపంలో ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుంది. భారత రక్షణ దళాల సామర్థ్యం ఏంటో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ చవిచూసింది. సాంకేతిక యుద్ధంలో భారత్ పరిణతి, ఆయుధ సంపత్తిని ప్రదర్శించంది. మేడిన్ ఇండియా రక్షణ వ్యవస్థలు ఎంత బలమైనవో.. ఎంత శక్తిమంతమైనవో చాటింది. ఈ యుగం యుద్ధాలది కాదు.. ఉగ్రవాదానిది అంతకన్నా కాదు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఎలాంటి చర్యలు, దాడులకూ భారత్ వెనుకాడదు. ఉగ్రవాదానికి అన్నపానీయాలు అందించే ఎవరినీ ఉపేక్షించదు. పాక్ బతకాలంటే ఉగ్రవాద శిబిరాలను తనంతట తానుగా తుడిచిపెట్టాలి. టెర్రరిజం, చర్చలు రెండూ ఏకాకలంలో ఉండవు. ఉగ్రవాదం, వాణిజ్యం రెండూ ఏకాకలంలో ఉండవు. ఉగ్రవాదం, నీటి పంపిణీ రెండూ ఏకాకలంలో ఉండవు' అని ప్రధాని మోదీ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు గట్టిగా హెచ్చరికలు పంపారు.

**ఆపరేషన్ సిందూర్‌తో దెబ్బతీశాం..**

'పౌరులు, పార్టీలు అన్నీ ఏకతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడ్డాయి. భారతీయ మహిళల నుదుటిపై సిందూరం తుడిచేసే వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో అదే ఆపరేషన్ సిందూర్. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బతీసింది. ఉగ్రవాదుల శిబిరాలపై భారత మిసైళ్లు, డ్రోన్లు కచ్చితమైన లక్ష్యంతో దాడులు నిర్వహించాయి. బహావల్‌పుర్, మురుద్కే లాంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి భీతావహ పరిస్థితిని భారత్ సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు ఏం చేస్తుందో భారత్ చెప్పింది. పాక్ గర్వంగా చెప్పుకొనే మిసైళ్లను ధ్వంసం చేశాం. పాకిస్థాన్ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ తీసుకొచ్చింది. భారత్ చర్యలకు బెంబేలెత్తిపోయిన పాకిస్థాన్ కాల్పుల విరమణ కోసం ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది. పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారు' అని మోదీ తెలిపారు.

# భారత్‌పై ఈగ వాలనివ్వం

ప్రభాత సమాచారం, హైదరాబాద్

భారత్‌పై ఈగ వాలకుండా నిత్యం పహారా కాస్తున్నామని ఇస్రో చైర్మన్ నారాయణన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ పాకిస్థాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో దేశ ప్రజల భద్రత కోసం నిరంతరం 10 శాటిలైట్లు పనిచేస్తున్నాయని తెలిపారు. ఇవి 24/7 నిర్విరామంగా పనిచేస్తూ ఉంటాయని ప్రజలు ధైర్యంగా ఉండాలని అన్నారు. దేశంలో పూర్తి భద్రతకు ఈ శాటిలైట్లు వివిధ దశల్లో నింగిలోకి పంపించినట్లు పేర్కొన్నారు. మణిపూర్‌లోని ఇంపాల్‌లో జరిగిన సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ 5వ స్నాతకోత్సవంలో ఇస్రో చైర్మన్ వి. నారాయణన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు పలు కీలక వ్యాఖ్యలు చేశారు. "10 ఉపగ్రహాలు దేశ భద్రత కోసం నిరంతరం పనిచేస్తున్నాయి. ప్రజలు ధైర్యంగా ఉండాలి. మన సరిహద్దు దేశాలు గురించి మనకు తెలుసు. మన దేశాన్ని సురక్షితంగా ఉంచాలంటే శాటిలైట్ల ద్వారానే సాధ్యం. భారతదేశంలో 7,000 కిలో మీటర్ల సముద్ర తీరం, ఉత్తర భూభాగాలపై నిరంతరం నిఘా ఉంచాలి. ఉపగ్రహాలు, డ్రోన్ టెక్నాలజీ లేకుండా దేశ భద్రత సాధ్యం కాదు" అని ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ అన్నారు. జాతీయ భద్రతపై ఇస్రో తీసుకుంటున్న చర్యలను, పోషిస్తున్న కీలక పాత్రను ఆయన వివరించారు. అంతేకాదు భద్రతాపరమైన అంశాలతో పాటు ఇస్రో ఉపగ్రహాలు వ్యవసాయం, టెలీఎడ్యుకేషన్, టెలీమెడిసిన్, వాతావరణ అంచనాలు, పర్యావరణ పర్యవేక్షణ, ఆహార భద్రత వంటి అనేక పౌర సేవల్లోనూ కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన వివరించారు. ముఖ్యంగా విపత్తుల సమయంలో నష్టాన్ని గణనీయంగా తగ్గించడంలో ఉపగ్రహాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. గతంలో విపత్తుల వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోతే నేడు ఆ పరిస్థితి లేదని గుర్తుచేశారు. అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన ఘన విజయాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. చంద్రయాన్1 ద్వారా చంద్రుడిపై నీటి జాడలను కనుగొన్న తొలి దేశంగా భారత్ నిలిచిందని నారాయణన్ గర్వంగా ప్రకటించారు. ఇప్పటివరకు 34 దేశాలకు చెందిన 433 ఉపగ్రహాలను భారత్ విజయవంతంగా ప్రయోగించిందని తెలిపారు.

# మారని పాక్ బుద్ధి

- మరోసారి కశ్మీర్‌పై డ్రోన్ల దాడి

ప్రభాత సమాచారం, హైదరాబాద్

పాక్ మరోసారి తన వక్రబుద్ధిని చూపించింది. కాల్పుల విమరణ చేస్తున్నామని చెబుతూనే దాడులకు పాల్పడుతోంది. భారత్, పాకిస్థాన్ మధ్య సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్స్ చర్చలు ముగిసిన కొద్దిసేపటికే పాకిస్థాన్ కశ్మీర్‌పై దాడికి పూనుకుంది. మరోసారి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. జమ్ము కశ్మీర్ సాంబా సెక్టార్‌లో పాక్ నుంచి డ్రోన్లు దూసుకొచ్చాయి. దాదాపు 30 నుంచి 50 వరకు డ్రోన్లు వచ్చినట్లు తెలుస్తోంది. ఆ డ్రోన్లను భారత క్షిపణి రక్షణ వ్యవస్థ కుప్పకూల్చింది. ప్రస్తుతం సాంబా సెక్టార్‌లో అధికారులు బ్లాక్ అవుట్‌ను అమలుచేస్తున్నారు.

# పాక్‌ను పరిగెత్తించిన S-400.. ఇక S-500 వస్తే చుక్కలే..

పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్.. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్, POKలో ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత పాకిస్థాన్ భారత్‌లోని జమ్మూ, పంజాబ్, రాజస్థాన్‌లోని సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్లు, క్షిపణులు, ఫైటర్ జెట్లతో దాడులకు యత్నించింది. కానీ మన భారత సైన్యం వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టింది. దీంతో భారత్‌లో ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం కూడా జరగలేదు. దీనికి ముఖ్యకారణం మనకు పటిష్టమైన ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ఉండటం వల్లే. అందులో కీలకమైనది S400 మిసైల్ సిస్టమ్.



ఈ S 400 మిసైల్ సిస్టమ్ పాకిస్థాన్ ప్రయోగించిన డ్రోన్లు, మిసైళ్లు, ఫైటర్ జెట్లను తిప్పికొట్టి గాల్లోనే పేల్చివేసింది. ప్రపంచంలోనే అత్యుత్తమైన ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌గా S400 గుర్తింపు తెచ్చుకుంది. 2018లో రష్యాతో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా వాటిని రూ.35 వేల కోట్లతో భారత్ ఐదింటిని కొనుగోలు చేసింది. ఇప్పటికే మూడు ఎస్400 మిసైల్ సిస్టమ్స్ భారత్‌లో ఉన్నాయి. రష్యాఉక్రెయిన్ యుద్ధం కారణంగా మరో రెండు S400 మిసైల్ సిస్టమ్స్ 2026లేదా 2027లో రావొచ్చని తెలుస్తోంది.

**S-400 మిసైల్ సిస్టమ్**

సుదర్శన చక్రగా పిలిచే ఈ ఎస్400 మిసైల్ సిస్టమ్.. దేశంలో ఉత్తర, పశ్చిమ సరిహద్దుల్లో మోహరించారు. ఇది యుద్ధ విమానాలతో పాటు డ్రోన్లు, బాలిస్టిక్ క్షిపణులు లాంటి అనేక వైమానిక దాడులను ముందుగానే వాటిని గాల్లోనే పేల్చేయగల సామర్థ్యం దీనికి ఉంటుంది. ఈ S400 మిసైల్ సిస్టమ్ 17000 కి.మీ వేగంతో పనిచేస్తుంది. ఇది దాదాపుగా 400 కి.మీ వరకు ఉన్న శత్రుదాడులను కూడా ఈజీగా గుర్తిస్తుంది. ఒకేసారి 36 క్షిపణులను టార్గెట్ చేసి వాటిని నాశనం చేస్తుంది. అలాగే ఒకే కోణంలో కాకుండా 360 డిగ్రీల కోణంలో వచ్చిన వాటిని కూడా ధ్వంసం చేస్తుంది.

**S-500 మిసైల్ సిస్టమ్**

S-500 అనేది S-400 కన్నా అధునాతన క్షిపణి వ్యవస్థ. ఇది హైపర్‌సోనిక్ మిసైల్స్, లోఆర్బిట్ శాటిలైట్లను కూడా తిప్పికొట్టగలదు. S-4--00 అనేది 400 కిలోమీటర్ల రేంజ్ వరకు మాత్రమే శత్రువుల క్షిపణులను కూల్చేయగదు. కానీ S-5-00 ఏకంగా 600 కిలోమీటర్ల రేంజ్‌లో శత్రుదాడులను తిప్పికొట్టగలదు. దీనిలో ఉండే అడ్వాన్స్‌డ్ యాక్టివ్ ఎలక్ట్రానికల్లీ స్కాన్‌డ్ అర్రే (AESA) రాడర్ ఏకంగా 2 వేల కిలోమీటర్ల దూరంలో నుంచే టార్గెట్‌లను గుర్తించగలదు. అయితే ఈ S-500 క్షిపణి వ్యవస్థను భారత్ ఇంకా కొనుగోలు చేయలేదు. అయితే రష్యా భారత్‌తో S-500 క్షిపణి వ్యవస్థను ఉమ్మడిగా ఉత్పత్తి చేసేందుకు ప్రతిపాదన చేసింది. దీంతో త్వరలో S-500 క్షిపణి వ్యవస్థ కూడా భారత్‌కు రానుంది. ఇవి భారత్‌కు వస్తే ప్రపంచంలో శక్తివంతమైన ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ కలిగిఉన్న దేశంగా భారత్ నిలవనుంది.

# ఉగ్రవాదుల కొత్త వ్యూహాన్ని బయటపెట్టిన ఇండియన్ ఆర్మీ

ఆపరేషన్ సిందూర్‌పై త్రివిధ దళాల అధికారులు మరోసారి మీడియాతో మాట్లాడారు. ''ఉగ్రవాదులు, వారికి సాయం చేసేవారే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టాం. ఉగ్రవాదానికి పాకిస్థాన్ అండగా ఉంటోంది. మనం ఉగ్రవాదులపై పోరాటం చేస్తున్నాం. కానీ పాకిస్థాన్ తమపై దాడులు చేస్తున్నామని భావిస్తోంది. పాక్ వివిధ రకాల డ్రోన్లతో భారత్‌పై దాడులకు యత్నించింది. అలాగే చైనా తయారు చేసిన పీఎల్ 15 మిసైళ్లతో కూడా పాక్ దాడులు చేసింది. మన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతో వాటిని అడ్డుకున్నాం. మా యుద్ధం పాకిస్థాన్ సేనతో కాదు, ఉగ్రవాదులతోనే. ఉగ్రవాదులు కొన్నేళ్లుగా తమ వ్యూహాలు మార్చుకుంటున్నారు. సైనికులనే కాకుండా.. యాత్రికులు, భక్తులను లక్ష్యంగా చేసుకుంటున్నారు. మే 9,10 తేదీల్లో పాక్ మన వైమానిక స్థావరాలను టార్గెట్ చేసింది. మేము ముందుగానే ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను యాక్టివేట్ చేశాం. అత్యాధునిక రాడర్లతో మనకు నిఘా వ్యవస్థ ఉంది. రాత్రి, పగలు పనిచేయగల సామర్థ్యం మన పైలట్లకు ఉంది. నౌకదళంపరంగా కూడా పూర్తిగా సన్నద్ధంగా ఉన్నామని'' తెలిపారు.



## గంజాయి కేసులో ఆరుగురి అరెస్టు, రిమాండ్‌కు తరలింపు

**ఆదిలాబాద్, మే 12 (ప్రభాత సమాచారం)**

గంజాయి కేసులో సోమ వారం వేర్వేరు చోట్ల ఆరుగురిని అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్పై విష్ణువర్ధన్ తెలిపారు. బాలాజీనగర్ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆదిలాబాద్ పట్టణంలోని తాటిగూడకు చెందిన ఖలీమొద్దీన్ అలియాస్ ఖల్లు పోలీసులను గమనించి పారిపోతుండగా పట్టుకున్నారు. అతన్ని తనిఖీ చేయగా 500 గ్రాముల గంజాయి లభించింది. కేఆర్కే కాలనీలో విక్రయించేందుకు వెళ్తున్నట్లు విచారణలో ఒప్పుకున్నాడు. కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు. మరోచోట ఐదుగురు అరెస్టు మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇండస్ట్రీస్ ఏరియా ప్రాంతంలో గంజాయి విక్రయించేందుకు ప్యాకింగ్ చేస్తున్న ఐదుగురిని అరెస్టు నట్లు ఎస్పై తెలిపారు. వారిలో సంజయ్ నగర్ కు చెందిన సయ్యద్ ముషారఫ్, బొక్కలగూడకు చెందిన అబ్దుల్ ఫజల్, మరో బాలుడు, భుక్తాపూర్ కాలనీకి చెందిన ఎండీ ఈర్షద్, రిక్షా కాలనీకి చెందిన బాలుడు ఉన్నారు. కిలో గంజాయి లభ్యమైంది. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

**మరొకరి రిమాండ్..**

గంజాయి విక్రయిస్తున్న నిందితుడిని అరెస్టు చేసి సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. గత నెల 28న ఆదిలాబాద్ పట్టణంలోని సీసీఐ వద్ద భుక్తాపూర్ కాలనీకి చెందిన షేక్ ఇర్ఫాన్ గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారంతో దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. 5 గ్రాముల గంజాయి లభించ్డంతో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లుగా వివరించారు.

## కుక్కల దాడిలో ఆరు మేక పిల్లలు మృతి

**ఆసిఫాబాద్, మే 12 (ప్రభాత సమాచారం)**

మండలంలోని పుంజుమేరగూడలో వీధికుక్కలు దాడి చేయడంతో గోపీచంద్‌కు చెందిన6 మేకపిల్లలు మృతి చెందాయి. రోజు మాదిరిగా నే సోమవారం మేక పిల్లలను ఇం ట్లో ఉన్న పాకలో వదిలేసి మిగిలిన మేకలను మేతకోసం తీసుకెళ్లాడు. సాయంత్రం ఇంటికి వచ్చి చూసేసరికి 6 పిల్లలు మృతిచెంది ఉన్నా యి. వాటిని పరిశీలించగా వీధికుక్కలుదాడి చేసినట్లు గుర్తించారు. ప్రభుత్వం ఆదు కోవాలని కోరుతున్నాడు.

## కారు ఢీకొని జింక మృతి

**ముథోల్, మే 12 (ప్రభాత సమాచారం)**

మండలంలోని తిమ్మాపూర్ గ్రామ సమీపంలో భైంసా-నిర్మల్ రహదారిపై సోమవారం కారు ఢీకొన్న ఘటనలో జింక మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు భైంసా నుండి నిర్మల్ వైపు వెళ్తున్న కారు తిమ్మాపూర్ గ్రామ సమీపంలో జింకను బలంగా ఢీ కొట్టడంతో మృతి చెందింది.



# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు

■ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ■ ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**మంచిర్యాల, మే 12 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్‌తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తాండూర్ మండలం గోపాల్రావుపేట గ్రామానికి చెందిన కాసిపాక లక్ష్మి తన పేరు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఉందని, తాను ఇల్లు నిర్మించుకునేందుకు అనుమతించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణం రాజీవ్‌నగర్కు చెందిన బొడ్డు భీమన్న తాను ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు చేపట్టానని, బిల్లులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం పాతమామిడిపల్లి గ్రామానికి చెందిన ఆరేపల్లి సత్తయ్య తన తండ్రి పేరిట గ్రామ శివారులో భూమి ఉ ందని, ఆయన మరణానంతరం కొందరు అక్రమంగా ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఇట్టి భూమిని తన తల్లి పేరిట పట్టా మార్పిడి చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం గుడిపేట, ముల్కల్ల, వేంపల్లి గ్రామాల ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు తాము గత కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్నామని, ఈ గ్రామాలు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్లో విలీనం అయినందున తమకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన చల్ల రాజు తాను రిజిస్ట్రేషన్ ద్వారా కొనుగోలు చేసిన భూమి నుండి కొంత భాగం గొల్లవాగు కాలువలో పోయిందని, ఇట్టి భూమికి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం పెద్దనపల్లి వార్డుకు చెందిన కుసనపల్లి అన్నపూర్ణ తాను ఇందిరమ్మ ఇండ్ల పథకంలో దరఖాస్తు చేసుకున్నానని, కూలీ పని చేసే తన భర్తకు ప్రభుత్వ ఉద్యోగం ఉన్నట్లుగా చూపించడం జరిగిందని, ఈ విషయమై తనకు న్యాయం చేస్తూ ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మాలెం భాగ్యలక్ష్మి తమ మండలంలోని లింగాపూర్ గ్రామ శివారులో గతంలో ఉన్న పిల్ల కాలువను కొందరు రైతులు పూడ్చి వేసి భూమి సాగు చేస్తున్నారని, ఉపాధి హామీ పథకం ద్వారా ఈ కాలువను పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.





### ఆదిలాబాద్ జిల్లా
## అధికారుల సంఘం ఎన్నిక

**ఆదిలాబాద్, మే 12 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా అధికారుల సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. సంఘ అసోసియేట్ అధ్యక్షుడిగా జడ్పీ సీఈవో జితేందర్‌రెడ్డి, అధ్యక్షుడిగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, వైస్ ప్రెసిడెంట్ డీడబ్ల్యూవో మిల్కా, జనరల్ సెక్రెటరీ డీఆర్డీవో రవీందర్ రాథోడ్, ట్రెజరర్‌గా జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి సునీతతోపాటు పలువురు ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులు కలెక్టర్ రాజర్షిషాను కలిసి సన్మానించారు.

## శివాలయం వార్షికోత్సవం

**మామడ, మే 12 (ప్రభాత సమాచారం)**
మండలంలోని నల్దుర్తి గ్రామంలోని శివాలయం వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని దేవత మూర్తులు విగ్రహాలను పూలమాలలతో సర్వంగ సుందరంగా అలంకరించారు. అభిషేకం, అర్చన యజ్ఞం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి



**ఆదిలాబాద్, మే 12 (ప్రభాత సమాచారం)**
జర్నలిస్టులపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని కోరుతూ సోమవారం కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్ టీయూడబ్ల్యూజే హెచ్ 143 నేతలు, పలువురు జర్నలిస్టులు వినతి పత్రం సమర్పించారు. ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో రిపోర్టర్ల పై కేసులు పెరగడమే కాక, ఎలాంటి విచారణ లేకుండానే జర్నలిస్టుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా కేసులు నమోదు చేయడంపై ఎస్పీ దృష్టికి తీసుకు రావడం జరిగిందని టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు బేత రమేష్ తెలిపారు. గుడిహత్నూర్‌తో పాటు జిల్లాలోని పలు మండలాల్లో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులపై అక్రమంగా బనాయించిన కేసులు ఎత్తివేయా లని ఎస్పీని కోరారు. అయితే ఇందుకు స్పందించిన ఎస్పీ గుడిహత్నూర్ లో విదినిర్వాహణలో న్యూస్ కవరేజ్ కు వెళ్లిన రిపోర్టర్ లపై పెట్టిన కేసులను ఎత్తి వేస్తున్నట్లు హామీ ఇచ్చారు. ఇకపై జర్నలిస్టులపై వచ్చే ఫిర్యాదులను అక్రిడేషన్ కమిటీ చైర్మన్ కలెక్టర్ దృష్టికి తీసుకువస్తామని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. నేర వ్యవస్థను, అసాంఘిక శక్తులను నియంత్రించేందుకు జర్నలిస్టులు సహకరించాలని కోరారు. కలెక్టర్, ఎస్పీని కలిసిన వారిలో యూనియన్ జనరల్ సెక్రెటరీ రాజు, ఉపాద్యక్షులు అన్వర్, యూని యన్ ప్రతినిధులు సిందే గంగాధర్, మాధవ్, దిగంబర్, కే.ప్రశాంత్, సుభాష్, రత్నాకర్, శ్రీనివాస్, ఎస్ ప్రవీణ్, ఎం సంతోష్, శంకర్ తేజ, ఇచ్చోడ, గుడిహత్నూర్, ఆదిలా బాద్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పోడు రైతులకు అవగాహన కార్యక్రమం

**కోటపల్లి, మే 12 (ప్రభాత సమాచారం)**
కోటపల్లి మండలంలోని నక్కలపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామంలో ఫారెస్ట్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం అధికారులు పోడు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోడు పట్టా హక్కు పత్రాలు కలిగి ఉన్న రైతులు మాత్రమే సాగు చేసుకోవాలని, హక్కు పత్రాలు లేనివారు సాగు చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని పోడు రైతులకు అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ కార్యక్రమంలో బీట్ అధికారులు అశోక్, స్వామి, పోడు రైతులు పాల్గొన్నారు.





### విద్యుత్ హై వోల్టేజీతో
## కాలిన టీవీలు, కూలర్లు
### ఆందోళనలో భుక్తాపూర్ కాలనీవాసులు

**ఆదిలాబాద్, మే 12 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని భుక్తాపూర్ కాలనీలో సోమవారం హై వోల్టేజీ విద్యుత్‌తో ఇంట్లోని టీవీలు, కూలర్లు, ఫ్రిడ్జ్, ఫ్యాన్లు, గృహోపకరణాలు, చార్జర్లు, టీవీ సెటప్ బాక్సులు కాలిపోయాయి. దీంతో కాలనీలో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. తమ ఇళ్లలో ఉన్న గృహ ఉపకరణాలు అన్ని తమకు తెలియకుండానే హై వోల్టేజ్ కాలిపోవడంతో అయోమయానికి లోనయ్యారు. దీంతో కాలానికి చెందిన పలువురు జిల్లా కలెక్టర్‌కు సమస్యను వివరించారు. గత సంవత్సరం కూడా హై వోల్టేజ్ వలన కాలనీకి చెందిన సుమారు 15 నుండి 20 ఇళ్లలో ఏసీలు, టీవీలో, గృహపకరణాలు అన్ని డ్యామేజ్ కావడం జరిగిందని తెలిపారు. వీటిపై పలుమార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసిన కూడా ఎలక్ట్రిసిటీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా చూడాలని ఆదేశించారు.

## బుద్ధుడి మార్గాన్ని అనుసరించాలి

**నార్నూర్, మే 12 (ప్రభాత సమాచారం)**
ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన గౌతమ బుద్ధుడి మార్గాన్ని అనుసరించాలని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గజానంద్ నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని త్రిరత్న బుద్ధ విహార్‌లో బుద్ధ జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు చేసి మహా ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో బాలాజీ, డైరెక్టర్ కాంతారావ్, బ్రీజులాల్, చంద్రశేఖర్, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.



# ‘ప్రజావాణి’ అర్జీలను పరిష్కరించాలి



**ఆసిఫాబాద్, మే 12 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి దృష్టికి వచ్చిన ప్రజల సమస్యలను వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పరిష్కరిస్తామని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ బావులకు త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని, పంపుసెట్లు మంజూరు చేయాలని జైనూర్ మండలం ఉషేగాం, పోచంలొద్ది గ్రామాలకు చెందిన రైతులు అర్జీ సమర్పించారు. దివ్యాంగుడినైన తనకు ఆసరా పింఛన్ మంజూరు చేయాలని పెంచికల్పేట్ మండలం గుంట్లపేట గ్రామానికి చెందిన సాగర్, దివ్యాంగ పత్రం పునరుద్ధరించి పింఛన్ ఇప్పించాలని ఆసిఫాబాద్ మండలం గుండి గ్రామానికి చెందిన బొమ్మకంటి మంజుల వేర్వేరుగా అధికారులకు విన్నవించారు. తనకు వారసత్వంగా రావాల్సిన భూమిని ఇతరులకు విక్రయించారని, అధికారులు స్పందించి న్యాయం చేయాలని వాంకిడి మండలం ఖిరిడి గ్రామానికి చెందిన జాడి జయబాయి వినతిపత్రం సమర్పించింది. తన భూమికి హద్దులు నిర్ధారించాలని ఆసిఫాబాద్ మండలం అప్పపల్లి గ్రామానికి చెందిన చునార్కర్ లక్ష్మి కోరింది. బెజ్జూర్ సహకార బ్యాంక్ నుంచి రూ.లక్షల ట్రాక్టర్ రుణం పొందానని, బకాయిలు చెల్లించినా నోటీసు అందించారని, అధికారులు న్యాయం చేయాలని రెబ్బెన గ్రామానికి చెందిన పొట్టి ధర్మయ్య అర్జీ అందించాడు. ఎస్సీ కార్పొరేషన్ నుంచి బోరుబావి, విద్యుత్ సౌకర్యం మంజూరు చేయాలని కౌటాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన గంధం మంజులాబాయి దరఖాస్తు చేసుకుంది. నిరుపేదనైన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని రాళ్లపేట్ గ్రామానికి చెందిన రెడ్డి ఉమారాణి వేడుకుంది. 65 ఏళ్లు ఉన్న తనకు వృద్ధాప్య పింఛన్ అందించాలని రెబ్బెన మండలం పర్స నంబాల గ్రామానికి చెందిన ఆదే యాదవ్ కోరాడు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- శ్రమదానం చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- హరిత రిసార్ట్ నుంచి ప్రభుత్వాసుపత్రి వరకు పాదయాత్ర
- జన్నారంలో రెండో రోజు కొనసాగిన ఆదివాసీ బున్యాది కార్యకర్తల సమ్మేలన్ కార్యక్రమం..
- నేడు ముగింపు
- హాజరు కానున్న రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్, మంత్రి సీతక్క













**జన్నారం, మే 12 (ప్రభాత సమాచారం)**

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పాటు పడాలని, నిత్యం పరిస రాలను శుభ్రం గా ఉంచుకోవాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, పేర్కొన్నారు. సోమవారం జన్నారం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్‌లో శిక్షణకు వచ్చిన ప్రజా ప్రతినిధులతో, నాయకులతో కలసి యోగ చేశారు. అక్కడి నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు పాదయాత్ర నిర్వహించారు. జై బాపు, జైబాపు, జై సంవిధాన్ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని శ్రమదానం నిర్వహించారు. మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ కలలు కన్న భారతదేశ నిర్మా ణంలో భాగ స్వాములు కావాలని పిలుపు నిచ్చారు.రాజ్యాం గమే మనకు రక్షణ కవచమని, రాజ్యాంగ రక్షణకై ప్రతి ఒక్కరూ పాటు పడాలన్నారు. బీజేపీ చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ జాతీయ ట్రైనింగ్ కన్వీనర్ రాహుల్, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర జిసిసి చైర్మన్ కోట్నాక తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, పాక్స్ చైర్మన్ అల్లం రవి, మోహన్ రెడ్డి, మచ్చ శంకరయ్య, ముత్యం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి కృషి

- జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క
- కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఆసిఫాబాద్, మే 12 (ప్రభాత సమాచారం)**

మారుమూల గ్రామాల్లో రహదారుల సౌకర్యాన్ని మెరుగుపర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఉమ్మడి జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. రెబ్బెన మండలం కొమురవెల్లి నుంచి కిష్టాపూర్ వరకు రూ.2కోట్లతో నిర్మించనున్న బీటీరోడ్డు పనులను సోమవారం కలెక్టర్ వెంకటేశ్ దోత్రే, ఎమ్మెల్సీ దండె విఠల్, ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి ప్రారంభించారు. మంత్రి మాట్లాడారు. జిల్లాలో రహదారుల నిర్మాణానికి రూ.10కోట్ల సీఆర్ఆర్ నిధులు కేటాయించామని తెలిపారు. కొమురవెల్లి నుంచి రంగాపూర్ మీదుగా కిష్టాపూర్ వరకు రూ.2కోట్లతో బీటీరోడ్డు నిర్మిస్తున్నామన్నారు. సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల్లో రూ.44 కోట్ల వ్యయంతో ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఐటీడీఏ పరిధిలోని



గిరిజనులకు ప్రత్యేక ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వడం నిర్మించడం సంతోషమన్నారు. నాణ్యతతో పనులు చేపట్టాలన్నారు.

**గుండెల్లో పెట్టుకునేలా పనిచేయాలి...**

ప్రజలు గుండెల్లో పెట్టుకుని పూజించేలా అధికారులు పనిచేయాలని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. చింతలమానెపల్లి మండలం డబ్బాలో సోమవారం కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎమ్మెల్సీ విఠల్‌తో కలిసి కుమురంభీం విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం సభలో మాట్లాడుతూ స్థానికంగా ప్రజ ల పోడు సమస్యను పరిష్కరించేందుకు అధికారులు పనిచేయాలన్నారు. ప్రజలపై జులుం చేయకుండా అవగాహన కల్పించాలన్నారు. ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆయా కార్య క్రమాల్లో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, డీఎఫ్‌వో నీరజ్ కుమార్, ఏఎస్పీ చిత్తరంజన్, సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డీఎస్పీ రామానుజం, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, డీఆర్డీవో దత్తారాం, ఎల్డీవో సుశాంత్ బొగాడె, తహసీల్దార్ రామ్మోహన్రావు, ఎంపీడీవో శంకరమ్మ, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి అజ్మీరా శ్యాంనాయక్

**సొంతింటి కల సాకారమే లక్ష్యం..**

రాష్ట్రంలో పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, వారి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. కౌటాలలో సోమవారం రాత్రి ఇందిరమ్మ నమూనా గృహాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన పేద ప్రజలు దశాబ్ద కాలంగా సొంతిళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తామని స్పష్టం చేశారు. మొదటి విడతలో ఇందిరమ్మ గృహాలు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ సూచనల మేరకు నిర్మించుకోవాల న్నారు. విడతలవారీగా నిధులు మంజూరు చేస్తామన్నారు. కౌటాల మండల అభివృద్ధికి సహకరిస్తామన్నారు.



విలేకరులు కావలెను

ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# వాలీబాల్ పోటీల విజేత 'నేరడిగొండ'




**రామకృష్ణాపూర్, మే 12 (ప్రభాత సమాచారం)**

రామకృష్ణాపూర్ లోని సింగరేణి ఠాగూర్ స్టేడియంలో రెండు రోజులు నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. లీగ్ పద్ధతిలో నిర్వహించిన పోటీల్లో మొత్తం 20 జట్లు పాల్గొన్నాయి. లీగ్ దశలో సత్తా చాటిన మంచిర్యాల, ఆదిలాబాద్, నేరడిగొండ, ధర్మారావుపేట జట్లు సెమీస్ కు చేరగా నేరడిగొండ, ధర్మారావుపేట జట్లు ఫైనల్స్ లోకి ప్రవేశించాయి. ఫైనల్స్లో నేరడిగొండ–ధర్మారావుపేట జట్లు హెూరాహెూరీగా తలపడ్డాయి. మొదటి రెండు సెట్లలో తలో సెట్ గెలుపొందగా నిర్ణయాత్మక మూడో సెట్లో 15–8 పాయింట్లతో నేరడిగొండ జట్టు టోర్నీ విజేతగా నిలిచింది. విజేతలకు ప్రథమ బహుమతి రూ.20 వేల నగదుతో పాటు ట్రోఫీ, ద్వితీయ బహుమతి రూ. 10 వేల నగదుతో పాటు వ్యక్తిగత బహుమతులు అందించారు. కార్యక్రమంలో నిజామాబాద్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ శేఖర్ బాబు, వసుధ హాస్పిటల్స్ డైరెక్టర్ ప్రశాంత్, సింగరేణి రిటైర్డ్ పీఈటీ వీరారెడ్డి, కోలిండియా వాలీబాల్ క్రీడాకారుడు రామ్మూర్తి, ఆయా పార్టీల నాయకులు పల్లెరాజు, గాండ్ల సమ్మయ్య, లక్ష్మణ్, సాగర్ రెడ్డి, నిర్వాహకులు బెల్లం శ్రీనివాస్, దుబ్బ శ్రీనివాస్, కుమార్, రాజేశం, తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, మే 12 (ప్రభాత సమాచారం)**



జిల్లాలో ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.